తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :02, సంచిక : 309 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, ఆదివారం ఫిబ్రవరి 16, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur



# దేశానికి రోడ్‌మ్యాప్ కానున్న కులగణన

- ☛ఫిరాయింపులపై కోర్టు ఆదేశాల మేరకు నడుచుకుంటాం
- ☛రాహుల్‌తో సిఎం రేవంత్ భేటీ
- ☛కేబినేట్‌పై చర్చించలేదని వెల్లడి



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 15(తెలుగు వెలుగు):** తెలంగాణలో కులగణన దేశానికి రోడ్ మ్యాప్ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా సుమారు గంటసేపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో సమావేశమైన రేవంత్‌రెడ్డి .. తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. కులగణన, ఎస్సీ వర్గీకరణ అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చినట్టు తెలుస్తోంది. భేటీ అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు.కులగణన ద్వారా ప్రజాసంక్షేమానికి బాటలు వేస్తున్నాం అని అన్నారు. కులగణన, ఎస్సీ వర్గీకరణలో తెలంగాణ ఒక రోల్ మోడల్. రాహుల్ గాంధీ చెప్పింది నేను కచ్చితంగా చేస్తా. రాష్ట్రంలో కులగణన సమగ్రంగా నిర్వహించాం. ఇందులో వెల్లడైన వివరాల ఆధారంగా భవిష్యత్తులో కమిషన్ గాని కమిటీ గాని వేసి ప్రజలకు ఏ విధంగా సంక్షేమ ఫలాలు చేరువ చేయాలనే దానిపై కసరత్తు చేస్తాం అని వివరించారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై కోర్టు ఉత్తర్వుల ప్రకారం నడుచుకుంటాం అన్నారు. ప్రధాని మోదీని వ్యక్తిగతంగా తాను తిట్టలేదు. మోదీ పుట్టుకతో బీసీ కాదని మాత్రమే చెప్పాను. పుట్టుకతో బీసీ కాదు కాబట్టే బీసీల పట్ల ఆయనకు చిత్తశుద్ధి లేదని అన్నాను. నా వ్యాఖ్యలను కిషన్‌రెడ్డి, బండి

వివరాలు 2లో

# మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పులకుప్పలుగా మార్చారు

- రహదారుల అభివృద్ధి కేంద్రం వేల కోట్లు
- విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**నల్లగొండ,ఫిబ్రవరి 15(తెలుగు వెలుగు):** తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు రాష్ట్రం మిగులు బడ్జెట్‌గా ఉందని, ఆ తరువాత అప్పులకుప్పలుగా మార్చారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణకు కేంద్రం నిధులు కేటాయించడం లేదన్నది పూర్తిగా అవాస్తమన్నారు. తెలంగాణకు ఇచ్చిన నిధులపై బహిరంగ చర్చకు సిద్ధమా అని రేవంత్ ప్రభుత్వానికి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. తెలంగాణలో జాతీయ రహదారుల కోసం లక్షా 20వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని అన్నారు. రూ. 80వేల కోట్ల పనులు నిర్మాణంలో ఉన్నాయని వివరించారు. కేంద్రం నుంచి రీజనల్ రింగ్ రోడ్, మెగా టెక్స్ టైల్ పార్క్, రైల్వే కోచ్ తెచ్చామని



ఉద్ఘాటించారు. శనివారం నల్గొండలో

వివరాలు 2లో

# నెట్ జీరో సిటీగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం

☛డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క వెల్లడి






## తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్‌గా మీనాక్షి నటరాజన్

# తెలంగాణలో ఎమ్మెల్సీ కోడ్

☛రేషన్ కార్డుల జారీలో కొంత ఆలస్యం



# కెసిఆర్‌పై కక్షతో రైతులకు వేధింపులు

- బనకచర్లపై అడుగులు పడుతున్న అడ్డుకోరా
- గోదావరి జలాలు వృధాగా పోతున్నా పట్టించుకోరా
- ప్రభుత్వంపై ఎమ్మెల్సీ కవిత ఘాటు వ్యాఖ్యలు

**హైదరాబాద్, 15(తెలుగు వెలుగు):** రాష్ట్రంలో దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొందని... మాజీ సీఎం కేసీఆర్‌పై కక్షతో రైతులను బాధపెడుతున్నారని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. శనివారం మీడియాతో ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. గోదావరి జలాలు కళ్ళముందే పోతున్నా పట్టించుకునే దిక్కులేదన్నారు. బనకచర్ల ప్రాజక్ట్ 190 టీఎంసీ కోసం చంద్రబాబు కొట్లాడుతున్నారని..బంకచర్లకు కేంద్రం అనుమతి

వివరాలు 2లో



# సతీష్ అక్రమ ఆస్తి రూ.100 కోట్లు

## ఏసీబీ దాడుల్లో దొరికిన విలువైన డాక్యుమెంట్లు, డబ్బులు నగలు

**హైదరాబాద్,15(తెలుగు వెలుగు):** గచ్చిబౌలిలో విద్యుత్ శాఖ ఏడీఈ సతీష్ రూ.50వేలు లంచం తీసుకుంటూ శుక్రవారం ఏసీబీ అధికారులకు చిక్కిన విషయము విధితమే.. దీంతో నిన్నటి నుంచి ఆయన నివాసంతోపాటు వివిధ ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. హైదరాబాద్, రంగారెడ్డి, కరీంనగర్ జిల్లాల్లో 22 ఎకరాల వ్యవసాయ భూమి, ఓపెన్ ప్లాట్లు, విల్లా, భవనాలు ఉన్నట్టు గుర్తించారు. ఈ స్థిరా స్తుల మార్కెట్ విలువ రూ.100 కోట్లకు పైగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తు న్నారు. ఏడీఈ నివాసంలో స్థిరాస్తి పత్రాలు, బంగారం, నగదు స్వాధీనం చేసుకు న్నారు. సోదాల అనంతరం సతీష్ ని రిమాండ్ కు తరలి ంచారు. కస్టడీకి తీసుకొని విచారిస్తే మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశముందని భావిస్తు న్నారు. ఏసిపి అధికారులు భావిస్తున్నారు. ఎవరి కి



తెలియకుండా ఎక్కడైనా బినామీ పేర్ల తో దాసి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. సతీష్ ని కస్టా నికి తీసుకుని విచారించిన తర్వాతనే పూర్తి ఆస్తు లు వివరాలు వెలువడి అవకాశాలు ఉన్నాయి.




# ఏప్రిల్ 1 నుంచి కొత్త పింఛన్ విధానం

**హైదరాబాద్,15(తెలుగు వెలుగు):** కేంద్రం ఏప్రిల్ 1వ తేదీ నుంచి కొత్త పెన్షన్ విధానం అమలుకు కసరత్తు పూర్తి చేసింది. కేంద్ర ప్రభుత్వం ఆమోదంతో ఇక పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు యూపీఎస్ పథకం అమలు కానుంది. ఈ పథకం ఇప్ప టికే ఎన్పీఎస్ లో ఉన్న ఉద్యోగులకూ వర్తిస్తుంది. ఇది పాత పెన్షన్ పథకం, జాతీయ పెన్షన్ వ్యవస్థ రెండింటి ప్రయోజనాలను కలిపి యూపీఎస్‌గా రూపకల్పన చేసారు. ఇప్పుడు ఉద్యోగులు దీని నుంచి పెన్షన్ పొందుతున్నారు. యూపీఎస్ అనేది ప్రభుత్వ కొత్త పథకం. జనవరి 24న ప్రభుత్వం యూపీఎస్‌ను అధికారికంగా నోటిఫై చేసింది. ఎన్పీఎస్ కిందకు వచ్చే

వివరాలు 2లో

# బిటెక్ పట్టభద్రులకు నైపుణ్యం కోర్సులు

- జీసీసీల్లో యువతకు ఉద్యోగ
- అవకాశాలు ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్,ఫిబ్రవరి 15(తెలుగు వెలుగు):** గ్లోబల్ కేపబిలిటి సెంటర్ల(జీసీసీ)లో తెలంగాణ యువతకు ఉపాధి అవకాశాలు దక్కేలా ప్రభుత్వం చొరవతీసుకుంటుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు తెలిపారు. ఈ విషయమై ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్‌లో జీసీసీలకు అనుకూల వాతావరణ ఉండడం వల్ల నగరం జీసిసిలకు హబ్‌గా మారుతుందన్నా రు. ప్రస్తుతం నగరంలో 355 జిసిసిలలో దాదాపు మూడు లక్షలమంది ఉద్యోగులు పనిచేస్తున్నారని, ప్రముఖ దిగ్గజ కంపెనీలు కొత్తగా జిసిసిలను హైదరాబాద్‌లో ప్రారంభించేందుకు ముందుకు వస్తున్నాయని మంత్రి వివరించారు. ప్రధానంగా బ్యాం కింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్(బిఎఫ్ఎస్ఐ) రంగంలో ఏర్పాటవుతున్న జిసిసిల సంఖ్య పెరుగుతుందన్నారు. బిఎఫ్ఎస్ఐ కన్సార్టియం, ఎక్విప్ సహకారంతో స్కిల్ యూనివర్సిటీ ద్వారా బిఎఫ్ఎస్ఐ జిసిసిలకు అవసరమైన నైపుణ్యమున్న మానవ వనరులుగా తెలంగాణ యువతను

వివరాలు 2లో

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పులకుప్పలుగా మార్చారు

(మొదటి పేజీ తరువాయి)

కిషన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పులి సరోత్తమ్ రెడ్డిని గెలిపించాలని కోరారు. మూడు ఎన్నికల్లోనూ పోటీ చేస్తున్న ఏకైక పార్టీ బీజేపీ మాత్రమే అని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల అకాంక్షల కోసం బీజేపీ పనిచేస్తుందని అన్నారు. రూ. 7వేల కోట్లతో రామగుండంలో యూరియా ఉత్పత్తి చేసే పరిశ్రమ ఏర్పాటుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భూమి పూజ చేశారని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. ఎరువులకు సబ్సిడీ ఇస్తూ రైతులను బీజేపీ ఆదుకుంటుందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు కేంద్రం ఏం ఇచ్చిందని అడగడం ఫ్యాషన్‌గా మారిందని విమర్శించారు. 2014 మిగులు బడ్జెట్‌గా ఉన్న తెలంగాణను పూర్తిగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలే దివాలా తీయించామని ఆరోపించారు. 11 ఏళ్లలో రూ.10 లక్షల కోట్లు రెండు పార్టీలు కలిసి అప్పులు చేశాయని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేస్తున్నారని మండిపడ్డారు. అద్భుతమైన తెలంగాణ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని కిషన్‌రెడ్డి విమర్శించారు.

# ఏప్రిల్ 1 నుంచి కొత్త పింఛన్ విధానం

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఈ యూపీఎస్ పథకం వర్తిస్తుందని అధికారులు స్పష్టం చేసారు. వాజ్‌పేయి హయాంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్‌పీఎస్‌ను ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో పాత పెన్షన్ పథకం, ఎన్పీఎస్ ప్రయోజనాలను కలిపి తాజాగా యూపీఎస్‌గా రూపొందించారు. ఈ పథకంలో భాగంగా ప్రభుత్వ ఉద్యోగులు చివరిగా వారు తీసుకున్న జీతంలో 50% పెన్షన్‌గా అందిస్తుంది. అదే విధంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యం, కుటుంబ పెన్షన్, ఏకమొత్తం చెల్లింపు వంటి ప్రయోజనాలు అందుతాయి. ఎన్పీఎస్ కింద ఉన్న ఉద్యోగులకు సైతం యూపీఎస్ ఎంచుకునే అవకాశం ఉంటుంది. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు కూడా యూపీఎస్ కింద ప్రయోజనాలను అందిస్తారు. యూపీఎస్ కింద ఉద్యోగి మరణించిన తర్వాత, పెన్షన్‌లో 60% అతని కుటుంబానికి కుటుంబ పెన్షన్‌గా ఇస్తారు.

# ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం

**- సిబ్బంది, నిర్వాహకులు, దాతలకు అభినందనలు**

**హైదరాబాద్,ఫిబ్రవరి 15(తెలుగు వెలుగు):**సమాజ సేవా రంగంలో ఎన్టీఆర్ ట్రస్ట్ 28 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ట్రస్ట్ సిబ్బందికి, నిర్వాహకులకు, దాతలకు సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలియజేశారు. ఆరోగ్య సంరక్షణ, విద్య, విపత్తు నిర్వహణ సాయం, సాధికారత జీవనోపాధి రంగాలలో పేదలకు, ఆపన్నులకు చేయూతనిస్తున్న మీ సేవా స్ఫూర్తి ప్రశంసనీయమన్నారు. ఈ క్రమంలో మహనీయుడు ఎన్టీఆర్ ఆశయాలను నెరవేరుస్తూ... మీ కృషి ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు చంద్రబాబు.

# ఘనంగా కొనసాగుతున్న సమతా కుంభ్ ఉత్సవాలు

**హైదరాబాద్,ఫిబ్రవరి 15(తెలుగు వెలుగు):** ఆధ్యాత్మిక నగరిగా భాసిల్లుతున్న రంగారెడ్డి జిల్లా ముచ్చింతల్‌లోని శ్రీ రామానుజక్షేత్రంలో సమతా కుంభ్ 2025 ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్ స్వామి పర్యవేక్షణలో జరుగుతున్న ఈ ఉత్సవాల్లో వేలాది మంది భక్తులు పాల్గొంటున్నారు. సమతాకుంభ్ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా ఆరో రోజు ఉదయం సుప్రభాత గోష్ఠితో పూజా కార్యక్రమాలు మొదలయ్యాయి. చినజీయర్‌స్వామి మార్గనిర్దేశంలో అందరూ ధ్యాన పద్ధతిని నేర్చుకున్నారు. ఆ తర్వాత అష్టాక్షరీ మంత్రజపంతో పాటు ఆరాధన కార్యక్రమాలు జరిగాయి. సేవాకాలం, శాత్తుముఱై తర్వాత భక్తులందరికీ స్వామివారు తీర్థం అందజేశారు.

# బిటెక్ పట్టభద్రులకు నైపుణ్యం కోర్సులు

(మొదటి పేజీ తరువాయి)

తీర్చిదిద్దాలని ప్రభుత్వం సంకల్పించిందని తె లిపారు. ఇందు కోసం ప్రత్యేకంగా బిఎఫ్ఎస్ఐ స్కిల్లింగ్ పేరిట ప్రత్యే ప్రోగ్రాంను ప్రారంభించిన ట్లు వెల్లడించారు. బీటెక్ పట్టభద్రులకు నాలుగు నె లల పాటు బ్యాంకింగ్ ఆపరేషన్స్, ఫైనాన్షియల్ మార్కెట్స్, ఇన్సూరెన్స్, ఇన్వెస్టమెంట్ బ్యాంకింగ్, స్టాఫ్‌వేర్, ప్రొగ్రామింగ్, అప్లికేషన్ అండ్ డేటాబేస్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్, సాఫ్ట్ స్కిల్స్ తదితర అంశాలపై తర్ఫీదు ఇస్తామని మంత్రి వివరించారు. ఈ కోర్సుకు కేవలం సర్టిఫికేట్, ఇతర అడ్మినిస్ట్రేటివ్ అవసరాలకుగాను రూ.5వేలు చెల్లించాల్సి ఉం టుందని తెలిపారు. ఈసారి ఈ కోర్సుకు 1,320 మంది బిటెక్ పట్టభద్రులు రిజిస్టర్ చేసుకున్నారని, వీరికి ప్రత్యేకంగా ఆదివారం గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండి యా(ఈఎస్ఐసి) ప్రాంగణంలో పరీక్ష నిర్వహించి ఎంపిక చేస్తా మన్నారు. ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్న పట్టభద్రులు స్కిల్ యూని వర్సిటీ వైబ్‌సైట్‌ను సందర్శించాలని మంత్రి శ్రీధర్‌బాబు సూచించారు.

# దేశానికి రోడ్‌మ్యాప్ కానున్న కులగణన

(మొదటి పేజీ తరువాయి)

సంజయ్ వక్రీకరించారు. మోదీకి చిత్తశుద్ధి ఉంటే జనగణనలో కులగణన కూడా చేయాలి. మంత్రివర్గ విస్తరణపై రాహుల్ గాంధీతో చర్చించలేదు. బడ్జెట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు తెస్తాం అని రేవంత్‌రెడ్డి అన్నారు.అయితే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ కావడంతో కేబినెట్ విస్తరణ కోసమేనని ఊహాగానాలు వినిపించాయి. మంత్రి పద వులు ఆశిస్తోన్న ఆశావహులు సైతం అప్రమత్తమయ్యారు. ఈ క్రమంలోనే కేబినెట్ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. తెలంగాణలో చేసిన కుల గణన గురించి రాహుల్ గాంధీకి వివరి ంచానని మాత్రమే తెలిపారు. కేవలం కుల గణన, ఎస్సీ వర్గీ కరణపై మాత్రమే రాహుల్ గాంధీతో చర్చించానని.. కేబినెట్ విస్త రణ, పీసీసీ కార్యకర్గ కూర్పుపై ఎలాంటి చర్చ జరగలేదని స్పష్టత ఇచ్చారు. మంత్రివర్గ విస్తరణ, పీసీసీ క్యార్గవర్గంపై చర్చించేందుకే ఈ భేటీ అన్న ఊహాగానాలు రేవంత్ రెడ్డి కొట్టి పారేశారు. కేబినెట్ విస్తరణ అంశం హై కమాండ్ చూసుకు ంటుందని స్పష్టం చేశారు. పార్టీ ఫిరాయింపుల అంశంపైన సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై కోర్టు ఉత్తర్వుల ప్రకారం నడుచుకుంటామని స్పష్టం చేశారు. కోర్టులు చేసే పనిని కేటీఆర్ చేయాలనుకుంటున్నారని.. ఉప ఎన్నికలు వస్తాయో రావో కేటీఆరే చెప్పేస్తున్నారని మండిపడ్డారు. గతంలో సబితా ఇంద్రారెడ్డి ఏ బీ ఫామ్ మీద గెలిచారు..? ఎవరి మంత్రి వర్గంలో పనిచేశారు..? తలసాని శ్రీనివాస్ 2014లో గెలిచింది ఏ బీ ఫామ్ మీద, మంత్రిగా పనిచేసింది ఎవరి ప్రభుత్వంలో..? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కులగణన, ఎస్సీ వర్గీకరణలో కమిషన్లు ఇచ్చే నివేది కలు చట్టబద్ధం చేస్తామని చెప్పారు. వీటిలో ఎక్కడా రాజకీయ జోక్యం ఉండదన్నారు. రాజకీయ జోక్యం ఉండకూడదు అనే ఉద్దేశ్యంతోనే కమిషన్ ఏర్పాటు చేస్తున్నామని క్లారిటీ ఇచ్చారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్‌కు పంపుతామని పేర్కొన్నారు.

# తెలంగాణలో ఎమ్మెల్సీ కోడ్

**● రేషన్ కార్డుల జారీలో కొంత ఆలస్యం**



**హైదరాబాద్,ఫిబ్రవరి 15(తెలుగు వెలుగు):** తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల దరఖాస్తు పక్రియ కొనసాగుతోంది. నూతనంగా దరఖాస్తు చేసే చాన్స్ కూడా కల్పిస్తోంది. దీంతో మీ–సేవా కేంద్రాల దగ్గర భారీగా జనం బారులు తీరుతున్నారు. గత రెండ్రోజుల నుంచి మీ–సేవా సెంటర్ల దగ్గర భారీగా రద్దీ నెలకొంటోంది. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నా కార్డు రాకపోవడంతో వాళ్లలో చాలా మంది మీ–సేవలో తిరిగి దరఖాస్తు చేసుకుంటున్నారు. అయితే ఈ ప్రక్రియ కొంత ఆలస్యం కానుందని సమాచారం. ప్రస్తుతం తెలంగాణలోని పలు జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉంది. మెదక్–నిజామాబాద్–ఆదిలాబాద్–కరీంనగర్ స్థానానికి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక జరగనుంది. అటు మెదక్–నిజామాబాద్–ఆదిలాబాద్–కరీంగనర్‌లో టీచర్ ఎమ్మెల్సీకి నగారా మోగింది. ఫిబ్రవరి 27వ తేదీన పోలింగ్ జరగనుంది. ఎన్నికల కారణంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వచ్చింది. దీంతో ఇది ముగిసేవరకు రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీ పక్రియ నిలిచిపోనుంది. గ్యాడ్యుయేట్, ఎమ్మెల్సీ ఎలక్షన్ ముగిశాకే నూతన రేషన్ కార్డుల జారీ పక్రియ మొదలవనుందని తెలుస్తోంది. అయితే కార్డుల కోసం దరఖాస్తు పక్రియ మాత్రం కొనసాగుతుందని.. ఇది నిరంతర పక్రియ అని, మీ–సేవా కేంద్రాల్లో అప్లయ్ చేసుకోవాలని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఎప్పటికప్పుడు దరఖాస్తులను పరిశీలించి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని అంటున్నారు.

# తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్‌గా మీనాక్షి నటరాజన్



**హైదరాబాద్,15(తెలుగు వెలుగు):**తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జిగా మీనాక్షి నటరాజన్ ఆ పార్టీ అధిష్టానం నియమించింది. ఇప్పటిదాకా ఆ స్థానంలో దీపా దాస్ మున్షి ఇన్చార్జిగా వ్యవహరించారు . ఆమె స్థానంలో మీనాక్షి నటరాజన్ నియమితులయ్యారు. ఆమెమధ్యప్రదేశ్‌కు చెందిన మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ పార్టీలో కింది స్థాయి నుంచి ఎదిగి కీలక పదవులను నిర్వహించారు. ఆల్ ఇండియా ఎన్,ఎస్,యూఐ మరియు యూత్ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా, అలాగే ఆల్ ఇండియా రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ చైర్‌పర్సన్‌గా ఆమె పాత్ర ప్రశంసనీయమైనది. అంతేగాక, ఏ,ఐ,సీ,సీలో కూడా కీలక బాధ్యతలు నిర్వహించిన ఆమె, 2009 మరియు 2014 లోక్‌సభ ఎన్నికల్లో మధ్యప్రదేశ్‌లోని మండ్‌సౌర్ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. భవిష్యత్ భారత ప్రధానిగా గుర్తింపు పొందిన రాహుల్ గాంధీ గారి అత్యంత నమ్మకమైన నేతల్లో మీనాక్షి నటరాజన్ ఒకరు నాయకురాలిగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జ్‌గా నియమితులవ్వడం హర్షణీయమైన పరిణామం. ఈ కొత్త బాధ్యతల్లో ఆమె విజయవంతంగా నిర్వహిస్తారని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు సహాయ సహకారాలు అందిస్తారని అంటున్నారు.

# పది పరీక్షల నిర్వహానకు పటిష్ట భద్రత

**● పరీక్షా సెంటర్ల వద్ద 8వేలకు పైగా సీసీ కెమెరాలు**

**● 40 మంది సిబ్బందితో కమాండ్ సెంటర్**



**హైదరాబాద్,ఫిబ్రవరి 15(తెలుగు వెలుగు):** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో వచ్చే నెల 5వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. అయితే ఈ పరీక్షల్లో పారదర్శకత కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాట్లు చేస్తున్న పరీక్ష కేంద్రాల్లో 8 వేలకిపైగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఇంటర్‌బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళికి వివరించారు. ఇప్పటికే ప్రారంభమైన ఇంటర్ ప్రయోగ పరీక్షలపై పర్యవేక్షణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందనీ, వాటిని బోర్డులోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేశామన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా కఠినమైన నిఘా ఉంటుందని వివరించారు. దేశ వ్యాప్తంగా ఉన్న విద్యా వ్యవస్థలకు ఇదొక ఉదాహరణగా నిలుస్తుందని ఆయన వివరించారు. ప్రభుత్వ, ప్రైవేట్, రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలలో ఏర్పాటు చేసిన 8 వేలకి పైగా కెమెరాలను పర్యవేక్షించడానికి 40 మంది సిబ్బందితో ఓ కమాండ్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మార్చి 5 నుంచి 25 వరకు జరగనున్న సమయంలో పారదర్శకత, సమగ్రత, భద్రతను నిర్ధారించడం ఈ నిఘా వ్యవస్థ ప్రధాన లక్ష్యం. ఈ మేరకు విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ పీఎల్ విశ్వేశ్వర్‌రావు, జ్యోత్స్నారెడ్డి పరీక్ష కేంద్రాల్లో కెమెరా వ్యవస్థ పనితీరును పరిశీలించారు. ఇంటర్ పరీక్షల్లో అవకతవకలకు పాల్పడకుండా లీకేజీలను నివారించడానికి, పరీక్ష మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండేలా ఏకకాలంలో పర్యవేక్షించడానికి వీలు కల్పిస్తుంది. ఎస్ఎస్–సీ హిందీ ట్రాన్స్‌లేటర్స్ పేపర్ 1 ఫలితాలు వచ్చేశాయ్.. ఎంత మంది క్వాలిఫై అయ్యారంటే? స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన కంబైన్డ్ హిందీ ట్రాన్స్‌లేటర్స్ పరీక్ష ఫలితాలు తాజాగా విడుదలయ్యాయి. ఈ మేరకు కమషన్ ప్రకటనను జారీ చేసింది. కంబైన్డ్ హిందీ ట్రాన్స్‌లేటర్స్ (పేపర్–1) పరీక్ష డిసెంబర్ 9న దేశవ్యాప్తంగా కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ఆన్‌లైన్ పద్ధతిలో నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్ష ద్వారా మొత్తం 312 ఖాళీలు భర్తీ చేయనున్నారు. పేపర్ 1లో క్వాలిఫై అయిన వారికి పేపర్2 (డిస్క్రిప్టివ్) పరీక్షకు హాజరు కావడానికి అవకాశం ఉంటుంది. పేపర్‌లో మొత్తం 2145 మంది అభ్యర్థులు షార్ట్‌లిస్ట్ చేసినట్లు కమిషన్ వెల్లడించింది.

# నెట్‌జీరో సిటీగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం

**● డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క వెల్లడి**




**హైదరాబాద్,ఫిబ్రవరి 15(తెలుగు వెలుగు):** ఫ్యూచర్ సిటీని నెట్‌జీరో సిటీగా నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఐజీబీసీ ఆధ్వర్యంలో నోవాటెల్‌లో నిర్వహిస్తున్న గ్రీన్ తెలంగాణ సమ్మిట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. 'ప్రపంచానికే ఆదర్శంగా ఉండేలా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తాం. ప్రభుత్వ అంకితభావం చాటిచెప్పడానికే ఐజీబీసీతో ఫ్యూచర్ సిటీపై ఎంఓయూ కుదుర్చు కున్నాం. రాష్ట్రాభివృద్ధి, అన్ని వర్గాల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకునే ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలు ఉంటాయి. పర్యావరణ పరిరక్షణ కోసం ఇప్పటికే కొన్ని నిర్ణయాలు తీసుకున్నాం. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెంచేలా మినహాయింపునిచ్చాం. రాష్ట్ర ఆదాయం తగ్గుతుందని తెలిసినా.. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఈవీ పాలసీ తీసుకొచ్చాం. హైదరాబాద్ నగర మౌలిక సదుపాయాలను మరింత పెంచేలా రూ.10 వేల కోట్లను కేటాయించాం. మూసీ సుందరీకరణ చేపట్టాం. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో స్థిరాస్తి రంగం ఆశించిన స్థాయిలో ఉంది. స్థిరాస్తి వ్యాపారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది' అని భట్టి అన్నారు.

# కెసిఆర్‌పై కక్షతో రైతులకు వేధింపులు

(మొదటి పేజీ తరువాయి)

ఇస్తే మన పరిస్థితి ఏంటని ఆమె ప్రశ్నించారు. పాలమూరు రంగారెడ్డికి కనీసం ఈ ఏడాది కాలంలో తట్టెడు మట్టి పోయలేదన్నారు.రాజకీయాల కోసం, అధికారం కోసం కొట్లాడుకుందాం కానీ రైతుల భవిష్యత్తు ఫణంగా పెట్టవద్దని హితవుపలికారు. రాష్ట్ర విభజన సభయంలో ఏడు మండలాలతో పాటు సీలేరు ప్రాజక్ట్ కోల్పోయామన్నారు. ఏపీలో టీడీపీ , బీజేపీ అలయన్స్ నడుస్తోందన్నారు. కొత్త ప్రాజెక్టుల కోసం అనుమతులు తెచ్చుకుంటున్నారని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల సర్వే పూర్తి చేసి ఫిగర్స్ స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో పెద్ద కుట్ర జరుగుతోందని విమర్శించారు. 46 శాతం ఉన్న బీసీలకు అదే స్థాయిలో విద్య, ఉద్యోగాల్లో అవకాశాలు ఇవ్వాలన్నారు. బీసీల విద్య, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్ల కోసం ప్రత్యేక బిల్లులు పెట్టాలన్నారు. మూడు బిల్లులు పెట్టకపోతే కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేనట్టే అని అన్నారు. 'మీకు నిజాయితీ ఉంటే సిన్సియర్‌గా రిజర్వేషన్లు ఇవ్వాలనుకుంటే మూడు బిల్లులు పెట్టండి. రేవంత్ రెడ్డి తనకు అవసరమైనప్పుడు బీజేపీ నేతలతో మాట్లాడిస్తుంటారని కవిత వెల్లడించారు. ఉదయం ఖమ్మం జిల్లాలో ఎమ్మెల్సీ కవిత పర్యటించారు. ఈ సందర్భంగా ఖమ్మం సబ్ జైల్లో రిమాండ్‌లో ఉన్న లక్కినేని సురేందర్‌ను పరామర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..లక్కినేని సురేందర్‌ను అక్రమంగా అరెస్ట్ చేశారని మండిపడ్డారు. కేసీఆర్‌ను కట్టడి చేయాలని చూస్తున్నారన్నారు. కొందరిని అరెస్ట్ చేస్తే కేసీఆర్‌ను అడ్డుకున్నట్లా అని ప్రశ్నించారు. రైతుబంధు రాలేదు, భీమా రాలేదు, ఫించన్ రాలేదు, ఉద్యోగాలు రాలేదు, అన్నీ దొంగ మాటలే అంటూ విరుచుకుపడ్డారు. 14 నెలల పాలనలో దొంగ హామీలే తప్ప చేసింది లేదన్నారు. ఖచ్చితంగా ప్రశ్నిస్తామని.. పాలించడం చేతకాక అక్రమ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని కేసులు పెట్టినా తగ్గేదే లేదని స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. కేసులకు భయపడొద్దని.. ప్రజాక్షేత్రంలో పోరాడుతూనే ఉందామని ఎమ్మెల్సీ కవిత పిలుపునిచ్చారు. ఏ కారణం లేకుండా బీఆర్ఎస్ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేస్తున్నారని, ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న నాయకులను టార్గెట్ చేస్తున్నార కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్నదని మండిపడ్డారు. అక్రమ కేసులతో కేసీఆర్ సైన్యాన్ని కట్టడి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని, కానీ కెసిఆర్ ని, కెసిఆర్ సైన్యాన్ని కట్టడి చేయడం ఎవరికి సాధ్యం కాదని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రశ్నించకుండా తమను ఆపలేరని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలన్ని, మోసాలన్నీ ప్రజల మనసుల్లోకి వెళ్లిపోయాయని, రైతులు, విద్యార్థులు, మహిళలతో పాటు అన్ని వర్గాలు ప్రభుత్వంపై గుర్రుగా ఉన్నాయని తెలిపారు. 14 నెలల పాలనలో రాష్ట్రానికి ఒరగబెట్టిందేమీ లేదని అందరికీ తెలిసిపోయిందని, ఆ భయంతోనే ఎవరిని పడితే వాళ్లను కేసులు పెట్టి జైల్లో వేస్తున్నారని చెప్పారు. గ్రామ సభల్లో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకు సురేందర్ పై అక్రమ కేసు నమోదు చేసి జైలు పంపారని, ప్రభుత్వం నడపడం చేతగాక, పథకాలు అందించడం చేతకాక వైఫల్యాలను కప్పిపెట్టుకుంటామంటే కుదరదని సూచించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ అమలు చేసేంత వరకు వెంట పడుతూనే ఉంటామ, అక్రమ కేసులకు తలొగ్గేదే లేదని, ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని తేల్చిచెప్పారు.

# రాష్ట్రంలో ఊపందుకున్న మద్యం అమ్మకాలు

**● డిమాండ్ తగ్గట్టుగా బీర్ల ఉత్పత్తి..**




**హైదరాబాద్, 15(తెలుగు వెలుగు):** రాష్ట్రంలో మద్యం అమ్మకాల జోరు ఊపందుకుంది. రోజురోజుకూ ఎండలు మండిపోతున్నాయి. మరోవైపు పెళ్లిళ్లు, శుభకార్యాల సీజన్.. దీంతో రాష్ట్రంలో బీర్ల అమ్మకాలు పెరిగినట్లు ఎక్సైజ్ శాఖ వర్గాలు చెబుతున్నాయి. ఈమేరకు డిమాండ్ కు తగ్గట్లు బీర్ల కంపెనీలు ఉత్పత్తిని పెంచేశాయి. డిమాండ్ కు తగ్గట్లు సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాయి. రాష్ట్రంలో మొత్తం 13 సంస్థలు బీర్లను తయారు చేస్తుండగా.. నాలుగు కంపెనీల్లో మూడు షిఫ్టుల్లోనూ తయారీని వేగవంతం చేశారు. ఒక్కో కంపెనీ రోజుకు 2 లక్షల బీర్లను తయారు చేసి డిపోలకు సరఫరా చేసేలా ప్రణాళికలు వేసుకున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో ఎక్కువశాతం బీర్లు తయారు చేసే కంపెనీ యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్. అయితే ఈ కంపెనీ సహా మొత్తం 13 కంపెనీలు రోజుకు సగటున 1.5 లక్షల నుంచి 2 లక్షల కాటన్ల బీర్లను డిపోలకు సప్లయ్ చేసే విధంగా ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ నుంచి అనుమతులు తీసుకున్నాయి. సంబంధిత రుసుములు కూడా చెల్లించాయి. సాధారణ రోజుల్లో రోజుకు రెండు షిఫ్టుల్లో మాత్రమే బీర్లను తయారీ చేస్తుంటారు. అయితే ప్రస్తుతం డిమాండ్ పెరిగింది. దీంతో మూడు షిఫ్టుల్లో పనులు నిర్వహిస్తున్నాయి. వీటిలో కింగ్‌ఫిషర్ సహా వివిధ బ్రాండ్లకు చెందిన బీర్లు సప్లయ్ అవుతున్నాయి. ఇలా ఆయా కంపెనీల నుంచి ప్రతి రోజు సగటున లక్షన్నర కాటన్ల బీర్లు 19 డిపోలకు చేరుతున్నాయి. మరోవైపు ఇటీవల బీర్ల ధరలను 15 నుంచి 20శాతానికి పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పెరిగిన మద్యం ధరలు ఈనెల 11 నుంచే అమల్లోకి వచ్చాయి. ధరల పెంపు వల్ల ఏడాదికి రూ.2వేల కోట్లు ఆదాయం వస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
ఆదివారం,
16 ఫిబ్రవరి 2025





# జగిత్యాల రూరల్‌లో 84, పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు

● వివరాలు వెల్లడించిన ఎంపీడీవో రమాదేవి


**తెలుగు వెలుగు జగిత్యాల ఆర్సి:** రానున్న (ఎంపిటిసి, జెడ్పిటిసి ) జగిత్యాల రూరల్ మండలంలో పోలింగ్ కేంద్రాల ప్రక్రియ పూర్తి చేసినట్టు ఎంపీడీవో రమాదేవి తెలిపారు. మండలంలోని 29 గ్రామపంచాయతీలుగా 16 ఎంపీటీసీ లకు ఎలక్షన్ పోలింగ్ ప్రక్రియలో పొందుపరిచినట్లు వివరించారు. రూరల్ మండలంలో 45 వేల 857 ఓటర్లు ఉన్నారన్నారు.

# పలు హోటల్స్ యందు తనిఖీలు









**తెలుగు వెలుగు శంకర్ పల్లి ఫిబ్రవరి 15:** మున్సిపల్ కమిషనర్ యోగేష్‌పురపాలక సంఘం శంకర్ పల్లి పరిధిలో నేడు ఉదయం 12 గం. లకు పలు హోటల్స్ యందు తనిఖీలు నిర్వహిoచి పరిశుభ్రంగా, లేనందుకు మరియు స్టోరేజ్ ఫుడ్( మిగిలి పోయిన చికెన్, అల్లం పేస్టులు మరియు అన్నము) ను వాడినందుకు అట్టి హోటల్స్ కి జరిమానాలు విధించడం జరిగింది. నందు మున్సిపల్ కమిషనర్ యోగేష్ వార్డు ఆఫీసర్ లు, ఎన్విరాన్మెంట్ ఇంజనీరి ఆనంద్, శానిటేషన్ Jawanలు పాల్గొనడం జరిగింది.జరిమానాలు విధించడం జరిగింది.పల్లె రుచులు హోటల్:5000/మసుల్దార్ మండి:30000/ ఎస్విఆర్ బెకిరి మిగతా బేకరీస్ కి అండ్ హోటల్స్ కి :5000/-

# ఘనంగా సంతు సేవాలాల్ జయంతి వేడుకలు...

### - ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బండి రమేష్...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** సంత్ సేవాలాల్ 286 జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని సేవాలాల్ నగర్ లో జరిగిన సేవాలాల్ జయంతి వేడుకలకు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ, ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇక్కడ ఏర్పాటుచేసిన సేవాలాల్ చిత్రపటానికి రమేష్ స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సేవాలాల్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయం అన్నారు. సేవాలాల్ బోధనలు ప్రతి ఒక్కరికి అనుసరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి కొడిమ్యాల ఆరోగ్య కేంద్రం సందర్శన



**కొడిమ్యాల:ఫిబ్రవరి15(తెలుగు వెలుగు):** కొడిమ్యాల మండల కేంద్రంలో శనివారం రోజున ఏర్పాటు చేసిన లెప్రసీ(కుష్టివ్యాధి)కేసుల పరిశీలన కార్యక్రమానికి డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీనివాస్ హాజరయ్యారు.తేదీ. 21/02/2025 రోజున రాష్ట్ర లెప్రసీ(కుష్టువ్యాధి నివారణ) బృందం వస్తున్న సందర్భంగా, మండలంలోని అన్ని సస్పెక్టెడ్ కేసులను,పాత కేసులను, మందులు వాడుతున్న కేసులను పరిశీలించి,మందులు వాడే విధానం గురించి వ్యక్తిగత పరిశుభ్రత గురించి అందరికీ అవగాహన కల్పించారు.అందరూ పాదరక్షలు ధరించాలని చెప్పారు. అందరూ కూడా లెప్రసీ గురించి అవగాహన కలిగి ఉండాలని, జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ తో పాటు మండల వైద్యాధికారులు డాక్టర్ పరమేశ్వరి,డాక్టర్ నరేష్,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి.రాజశేఖర్,సూపర్వైజర్లు శ్రీనివాస్,అలివేలు హెల్త్ అసిస్టెంట్లు,ఏఎన్ఎంలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కూకట్పల్లి నియోజకవర్గం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ నూతన కార్యవర్గం నియామకం...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(143) కూకట్పల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని శనివారం యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కాన్ని మారుతి సాగర్ లు ప్రకటించారు. నూతన అధ్యక్షులుగా నిమ్మల శ్రీనివాస్ ,ప్రధాన కార్యదర్శిగా కోహీరు నాగరాజు, కోశాధికారిగా సదా మహేష్ లను నియమిస్తూ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. నియామక ఉత్తర్వులను రాష్ట్ర అధ్యక్షులు అల్ల%శీ% నారాయణ స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.మారుతి సాగర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్కే దయాసాగర్ లు త్వరలో మిగతా పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. జర్నలిస్టు సంక్షేమ కోసం గత పది సంవత్సరాలుగా టీయూడబ్ల్యూజే 143 ఆధ్వర్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని వివరించారు. కూకట్పల్లిలో అర్హులైన జర్నలిస్టులందరికీ సంక్షేమ కార్యక్రమాలు అందేలా, వారి సమస్యల పరిష్కారానికి మన యూనియన్ తరపున కృషి చేయాలని కోరారు.

# బంజారా జాతికి ఆధ్యాత్మిక మార్గదర్శి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్: టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింస సిద్ధాంతానికి పునాదులు వేసిన ఆదర్శమూర్తి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు.శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా రాఘవేంద్ర నగర్ లో సేవాలాల్ జయంతి ఉత్సవంలో శంకర్ నాయక్ ఆహ్వానం మేరకు జయంతి వేడుకలలో పాల్గొని సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం,మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్ లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ప్రతి బంజారాలు జగదాంబ మాతను ఎలాంటి ప్రతిఫలమూ ఆశించకుండా పూజించాలనీ, మత్తు, దూమపానాలు శాపాలు వంటివని అయన బోధించారన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ ప్రజల కోసం చేసిన ఉద్యమాలలో ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడులను అరికట్టడం వంటివి చేసారని, సన్మార్గంలో తన జాతిని నడిపించి భారత్ లోని దాదాపు 11 కోట్ల మంది బంజారాలకు ఆరాధ్య దైవంగా నిలిచారన్నారు. సంచార జాతివారైన వీరు రజాకార్లతో పోరాడారని, నవాబులు వారి ధైర్య సాహసాలకు మెచ్చి భూములను ఇనాములుగా ఇచ్చారని చరిత్ర చెబుతుందన్నారు. సమాజం అభివృద్ధి చెందాలంటే కష్టపడి పనిచేయాలని, లక్ష్య సాధనకు నిరంతరం ప్రయత్నించాలని సందేశం ఇచ్చారన్నారు. సహాయ గుణం విరివిగా కలవారని, ధైర్యసాహసాలకు ప్రతీక అని, సేవాలాల్ మహారాజ్ ప్రవచనాలు కేవలం బంజారా సమాజానికే కాకుండా, సమాజంలోని ప్రతి ఒక్కరికి మార్గదర్శకంగా నిలిచాయి అన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజపుత్, శ్రీమతి కైలా, అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణానికి బండి రమేష్ వితరణ...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఫతేనగర్ డివిజన్ ప్రభాకర్ రెడ్డి నగర్ లో నూతనంగా నిర్మించనున్న ఆలయ నిర్మాణానికి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ 50 వేలను ధన రూపంలో శనివారం బాల నగర్ లోని పార్టీ కార్యాలయంలో ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. ఇక్కడ సోమవారం ఆంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట జరగనుంది. ఈ సందర్భంగా ఆలయ పండితులు ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహిస్తున్నారు.విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి బండి రమేష్ ముఖ్యఅతిథి గా హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, లక్ష్మయ్య , యుగంధర్, యలమంచి ఉదయ్ కిరణ్, శివ చౌదరి, రాజ్ పటేల్, అస్లాం, శరత్ ,సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

# గండ్రేడులో కూటమి అభ్యర్థి తరపున ప్రచారం



**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** పెదపూడి మండలం గండ్రేడులో అనపర్తి నియోజకవర్గ టీడీపీ మహిళా అధ్యక్షురాలు జుత్తిక సూర్యకుమారి, కూటమి నేతలు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం ను గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు.శనివారం గ్రామంలో ఉన్న పట్టభద్రుల ఓటర్లను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు పేరాబత్తుల రాజశేఖరం కి వేసి గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా సూర్యకుమారి మాట్లాడుతూ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు గండ్రేడులో పేరాబత్తుల రాజశేఖరం కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వల్లూరు వీరేంద్ర, నూనె వెంకటరమణ, మేడిశెట్టి సత్తిబాబు,ఏకాశి, గంట రాజు, నూనె సుబ్బరాజు, గుండు సత్యవతి, నున్న దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ గ్రాంట్, స్పోర్ట్స్ గ్రాంట్ నిధులతో పాఠశాలకు అవసరమైన వస్తువులు కొనుగోలు చేయాలి: జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** కొనుగోలు చేసిన సామాగ్రి పాఠశాలలో అందుబాటులో ఉండాలి. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు కొనుగోలు చేసిన సామాగ్రికి సంబంధించి రికార్డులు మెయింటైన్ చేయాలి. విద్యాశాఖ పై కలెక్టర్ సమీక్ష.పోతిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి.ఇది పరీక్షల సమయం.కష్టపడి చదవాలి... జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలి విద్యార్థులకు సూచించిన కలెక్టర్.జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలకు ప్రభుత్వం కేటాయించిన స్కూల్ గ్రాంట్, స్పోర్ట్స్ గ్రాంట్, ఇతర నిధులను పాఠశాలల అవసరాలకి ఖర్చు చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు విద్యాశాఖ అధికా రులకు సూచించారు. జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ లో జిల్లా విద్యాశాఖ అధికారి, సంరక్ష కోఆర్డినేటర్లు, డి సి ఈ బి కార్యదర్శి తో విద్యాశాఖ కార్యక్రమాలు పదోతరగతి వార్షిక పరీక్షలు పాఠశాలకు విడుదలైన నిధులు గురించి ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారుల ఉద్దేశించి మాట్లాడారు. పాఠశాలలకు విడుదలైన నిధులను ప్రధానోపాధ్యాయులు పాఠశాలల అవసరాలకు ఖర్చు చేయాలని స్కూల్ గ్రాంటు, స్పోర్ట్స్ గ్రాంటు ఇతర నిధులను వెంటనే ఖర్చుచేసి కొనుగోలు చేసిన సామాగ్రి పాఠశాలల్లో అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వం మంజూరు చేసిన ప్రతి రూపాయికి సంబంధించి లెక్కలను రికార్డులను మెయింటైన్ చేయాలని అధికారులకు సూచించారు. సమీక్ష ముగిసిన అనంతరం కలెక్టర్ పోతిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదవతరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతులను పరిశీలించి వారి ప్రతిభా సామర్థ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. 10వ తరగతి జీవితంలో కీలకమైనదని పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందన్నారు పదవ తరగతి పరీక్షలు సమయం దగ్గర పడుతున్నందున ప్రతిరోజు అన్ని సబ్జెక్టులు చదువుకునేలా వ్యక్తిగతంగా టైం టేబుల్ రూపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల తో మాట్లాడి పాఠశాలకు వచ్చిన నిధులు ఖర్చు వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల నిధుల ఖర్చు వివరాలు నివేదిక రూపంలో సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు వెంటనే ఆయా పాఠశాలలకు మంజూరైన నిధులను వెంటనే ఖర్చు చేయాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులలో టైం టేబుల్ ప్రకారం స్నాక్స్ అందించాలని తగిన ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి

**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్ ఫిబ్రవరి 15:** మెదక్ జిల్లా పెద్ద శంజరంపేట మండల కేంద్రం లో బంజారాల ఆరాధ్య దైవమైన సంత్ సేవలల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల ఎస్. టి .సెల్ అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ మండలంలో 13 తాండాలు ఉన్న మండలంలో మా లంబాడీలకు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహించుకోవడానికి సరైన స్థలం లేదు మరియు కమిటీ హాల్ లేదని గతంలో ఉన్న ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి కి మండలంలో స్థలం కేటాయించమని చెప్పిన పట్టించుకోలేదు . దయచేసి ఇప్పటికైనా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాపై దయ తలచి మండలంలో సేవాలాల్ జయంతి వేడుకలు నిర్వహించుకోవడానికి స్థలం కేటాయించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో రామావత్ గోపాల్ నాయక్, మాజీ ఎంపిటిసి రాజు, విట్టల్, పులియ నాయక్, దేనియ నాయక్, వి.చిన్న, ఈశ్వర్ నాయక్, తదితర తాండల నాయకులు పాల్గొన్నారు.



# గుణాత్మక విద్య అందించాలంటే పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడాలి: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** గుణాత్మక విద్య అందించాలంటే పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపర్చాలని ,అందుకు ప్రభుత్వం కేటాయించిన నిధులను సమర్థంగా వినియోగించాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు పేర్కొన్నారు.ఐసీసీ సమావేశ మందిరంలో శనివారం పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, ఎంపిక చేసిన పాఠశాలల ప్రధానోపాధ్యాయుల తో పాఠశాలల అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు .ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పీఎం శ్రీ పథకం కింద 44 పాఠశాలలు ఎంపికైనాయని ,ఎంపికైన పాఠశాలల్లో పీఎం శ్రీ పథకం కింద మంజూరైన నిధులతో క్రీడలు,నైపుణ్యాభివృద్ధికి వినియోగించాలని అధికారులకు సూచించారు. సర్వశిక్షాభియాన్ , పీఎం శ్రీ పథకం, నిధులతో పాఠశాలల అభివృద్ధి పనులు హెూలిస్టిక్ గా అభివృద్ధి చేయాలని అన్నారు . జిల్లా లో పాఠశాలల అభివృద్ధి విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేలా ఉండాలని కలెక్టర్ సూచించారు. పీఎం శ్రీ పథకం కింద వచ్చిన నిధులను తరగతి గదుల నిర్మాణం, కిచెన్ గార్డెన్, ఫీల్డ్ విజిట్, ఎల్ఈడీ లైటింగ్, లైబ్రరీ అభివృద్ధి, మరుగుదొడ్లు, తాగునీటి వసతి, ల్యాబ్ ఏర్పాట్లు, స్పోర్ట్స్ కిట్స్




,వంటి తదితర అభివృద్ధి పనులకు వినియోగించాలని అధికారులకు సూచించారు . పాఠశాలల్లో అభివృద్ధి పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి కావాలని అన్నారు. నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తిచేయాలి. నిధుల వినియోగం పారదర్శకంగా ఉండాలి. అధికారులు సమన్వయం తో వేగంగా పూర్తీ చేయాలని పేర్కొన్నారు. ఈ పథకం కింద ప్రాధాన్యత గా బాలబాలికలకు సురక్షిత, శుభ్రమైన వాతావరణం కల్పించడం, పర్యావరణహిత మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం , టెక్నాలజీ ఆధారిత బోధన అభ్యాస పద్ధతులను అందుబాటులోకి తేవడం , క్రీడలు, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం వంటి అంశాలను లక్ష్యాలు



గా చేర్చడం జరిగిందన్నారు . సర్వశిక్షాభియాన్,పథకం జిల్లాలోని పాఠశాలలకు స్పోర్ట్స్ మెటీరియల్ ,పరికరాలు వంటి మెటీరియల్ కొనుగోలు చేసి స్టాక్ రికార్డ్స్ లో నమోదు చేయాలని తెలిపారు . ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని నిత్యం సమీక్షిస్తూ, ఎలాంటి జాప్యం లేకుండా వేగంగా పూర్తీ చేయాలని సూచించారు. విద్యార్థులకు మెరుగైన అభ్యాస వాతావరణం కల్పించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో,డి ఇ ఓ వెంకటేశ్వర్లు , ఈ ఈ పి ఆర్ జగదీశ్ , జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ఎంఈవోలు , పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజక వర్గం వివేక్ నగర్ లో నివాసం ఉండే గైక్వాడ్ లక్ష్మణ్(55) లివర్ ఇన్ఫెక్షన్ వలన అత్తాపూర్ లోని జోయి హాస్పిటల్ లో చేరి చికిత్స చేయించుకోవడం జరిగింది. వారు కోలుకున్న తరువాత కూకట్పల్లి లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుట్టుముక్కల వెంకటేశ్వరరావు కార్యాలయంలో సంప్రదించగా వారికి కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిదికి దరఖాస్తు చేయించడం జరిగింది. వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 125000 రూపాయలు మంజూరు అయినవి.అట్టి చెక్కును జీ.వి.ఆర్ కార్యాలయంలో గైక్వాడ్ లక్ష్మణ్ కి కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అందజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, శివ చౌదరి, రమణ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## మాద్వార్ తాండలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి వేడుకలు





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ ఫిబ్రవరి 15:** నారాయణఖేడ్ మండలం పరిధిలోని మాద్వార్ తాండలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతిని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో పూజారి లక్ష్మణ్ నాయక్, మాద్వార్ తాండ నాయక్ గేమ్యా నాయక్, తాండ కారోభరి తాన్య నాయక్ , వీరితోపాటు తాండ పెద్దలు విట్టల్ నాయక్ దేవుల నాయక్, సర్దార్ నాయక్,నేనవత్ రవి నాయక్, పాల్యా శంకర్ నాయక్, తుకారాం నాయక్ ,దేవిసింగ్ నాయక్ మోహన్ ,కృష్ణ ,దుర్గా నాయక్ ,నెహ్రూనాయక్ తదితరులు ఈ జయంతి ఉత్సవంలో పాల్గొని విజయవంతంగా నిర్వహించారు సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15 న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సెలవును ప్రకటించాలని తాండ పెద్దలు ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేయడం జరిగింది.

## ఇందిరమ్మ ఇండ్లు పైలెట్ ప్రాజెక్టు

### - ధర్మాజీపేట గ్రామంలో సమావేశం

**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ ఫిబ్రవరి 15:** రాయికల్:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమంలో భాగంగా, రాయికల్ మండలంలోని ధర్మాజీపేట గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు సమావేశం శనివారం జరిగింది. గ్రామసభలో 147 మంది లబ్ధిదారులకు ఇండ్లు మంజూరయ్యాయి.సమావేశంలో ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన అంశాలపై చర్చించడంతో పాటు, లబ్ధిదారులకు భూమి చదును చేసుకోవడానికి సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి. చిరంజీవి, ఎం పి ఓ కే. సుష్మ, ఏఈ పిఆర్ సి వి ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి టి.రాజేందర్ సహా గ్రామస్తులు పాల్గొన్నారు.




## పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: సూపరింటెండెంట్ డాక్టర్ రామ గుర్రెడ్డి





**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** ప్రతి ఒక్కరు తమ ఇల్లు, పరిసరాలు, కార్యాలయాలు శుభ్రం చేసుకుంటే మన గ్రామాలు శుభ్రంగా ఉంటాయని దీంతో అనారోగ్య సమస్యలు తలెత్తవని అనపర్తి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ తాడి రామ గుర్రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఏరియా ఆసుపత్రిలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా డాక్టర్ రామ గుర్రెడ్డి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.వైద్యశాల ఆవరణలో పిచ్చి మొక్కలు,చెత్త తొలగించి శుభ్రం చేశారు.అనంతరం అనపర్తి ఐదవ సచివాలయంలో తడి చెత్త - పొడి చెత్త వేరు చేసే విధానం గురించి ఎంపిడివో రామకృష్ణారెడ్డి, డాక్టర్ రామ గుర్రెడ్డి ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రామ గుర్రెడ్డి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు పనిచేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వారా కుమారి,సిఎస్ ఆర్ఎంఓ డాక్టర్ పద్మశ్రీ, ఆస్పత్రి అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## భవితాలో ఘనంగా వీడ్కోల సమావేశం











**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** స్థానిక సదాశివపేట భవిత జూనియర్ కళాశాలలో శనివారం నాడు ఘనంగా వీడ్కోల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొదటి సంవత్సరం విద్యార్థులు లు రెండవ సంవత్సర విద్యార్థులకు వీడ్కోలు పలకడం జరిగింది. ఇందులో రెండవ సంవత్సరం మొదటి సంవత్సరం విద్యార్థులు ఆటపాటలతో అలాగే కళాశాలలో వారు పొందిన అనుభూతులను వివరించడం జరిగింది. అధ్యాపకులు కూడా వారి అనుభవాలను విద్యార్థులకు చదువు పట్ల సూచనలు సందేశాలను తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించికరస్పాండెంట్ ప్రిన్సిపాల్ బాలరాజు మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యతోపాటు క్రమశిక్షణతో కూడిన చదువు ఉంటే సమాజంలో మంచి పేరు నైపుణ్యాలు ఉండవచ్చా అని పేర్కొన్నారు. ఈ రోజు నుంచి విద్యార్థిని విద్యార్థులు వార్షిక పరీక్షలకు సన్నిధానం కావాలని పేర్కొన్నారు. అలాగే గతంలో ఏ విధంగా అయితే రాష్ట్రస్థాయి ర్యాంకులను సాధించామన్నారు. వాటిని మళ్లీ ఈ విద్యా సంవత్సరంలో కూడా రాష్ట్ర జిల్లా పట్టణ స్థాయి ర్యాంకులను మన విద్యార్థులు పొందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మధుకర్ రెడ్డి, రాజు, అధ్యాపకులు మనోహర్, మల్లేశం, సాధన డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ రవికుమార్, కళాశాల అధ్యాపకులు మొదటి రెండవసంవత్సరం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## భరత్ నగర్ కాలనీలో ఘనంగా శ్రీశ్రీశ్రీ గురు దత్తాత్రేయ స్వామి విగ్రహ ప్రతిష్ట...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్, భరత్ నగర్ కాలనీ లోని శ్రీ హరిహర క్షేత్రం ఆలయ ప్రాంగణంలో చైర్మన్ పి. నాగిరెడ్డి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ గురు దత్తాత్రేయ స్వామి విగ్రహప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ హాజరైయ్యి విగ్రహాప్రతిష్ట ప్రత్యేక పూజల్లో పాల్గొని భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుష్పారెడ్డి, సత్యం శ్రీరంగం, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, లక్ష్మయ్య, సాదు ప్రతాప్ రెడ్డి, తూము మనోజ్, శివ చౌదరి, కృష్ణ రాజపుట్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సిఆర్పిలకు నివాళులర్పించిన న్యాల్కల్ సమగ్ర శిక్ష ఉద్యోగులు




**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ ఫిబ్రవరి 15:** విధి నిర్వహణ లో భాగంగా శుక్రవారం రోజున రోడ్డు ప్రమాదంలో చనిపోయిన సిఆర్పి లకు నివాళులు అర్పించిన న్యాల్కల్ సమగ్ర శిక్ష ఉద్యోగులు వివరాలల్లోకి వెళితే శుక్రవారం రోజున మెదక్ జిల్లా చేగుంట మండలం జిల్లా పరిషత్ మక్కరాజిపేట కాంప్లెక్స్ లో పనిచేస్తున్న ఇద్దరు సిఆర్పి లు డి రమేష్ మరియు ఎర్ర శ్రీనివాస్ కాంప్లెక్స్ నుండి మండల విద్యా కేంద్రానికి ద్విచక్ర వాహనము పై వెళ్తుండగా రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మరణించారు .కావున ప్రభుత్వం వారికి 50 లక్షల పరిహారం చెల్లించి మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకోవాలని న్యాల్కల్ మండలంలో శనివారం రోజున చనిపోయిన సిఆర్పి లకు నివాళులు అర్పించి సమగ్ర శిక్ష ఉద్యోగుల ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్ఐఎస్ కోఆర్డినేటర్ రవి ,కంప్యూటర్ ఆపరేటర్ మోహన్ మరియు సిఆర్పి లు రవీందర్ ,గోపాల్, విశ్వనాథం, రాజు,మానిక్,జ్యోతి,లక్ష్మి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సంత సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సదాశివపేట:** శనివారం నాడు సదాశివపేట మండలంలోని మద్దికుంట తాండ గ్రామంలో బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.సేవాలాల్ జయంతి సందర్భంగా సదాశివపేటలో వీధి వీధినా యువకులు సేవాలాల్ భక్తి పాటలతో నృత్యాలతో అంగరంగ వైభవంగా ఊరేగింపు ఉత్సవాలు నిర్వహించారు.పిఎసిఎస్ వైస్ చైర్మన్ పాండు నాయక్, రమేష్, రాము, నరేష్, హరి, తరుణ్, వినోద్, శ్రీనివాస్, రవి, శంకర్, శ్రావణ్, అనిల్, ప్రవీణ్, పవన్, రవి, మద్దికుంట పెద్దతండ, మద్దికుంట చిన్న తండా, తంగడపల్లి తాండ ప్రజలు గ్రామ పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ - తడి పొడి చెత్తపై అవగాహన



**తెలుగు – వెలుగు, తూ. గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వర్ణాంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. శనివారం ఎంపీడీవో నరేంద్ర రెడ్డి,ఈవోఆర్డి ఎంఎస్ఎన్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యాలయం,పరిసర ప్రాంతాలు శుభ్రం చేశారు.స్వయంగా ఎంపీడీవో నరేంద్ర రెడ్డి, ఈవోఆర్డి ఎంఎస్ఎన్ రెడ్డి కార్యాలయ ఆవరణ, ఆఫీసులో వస్తువులు శుభ్రం చేశారు.అనంతరం తడి చెత్త, పొడి చెత్త నిర్వహణపై ఇవోఆర్డి ఎమ్ఎస్ఎన్ రెడ్డి సిబ్బందితో కలిసి పెదపూడి మండలం పెద్దాడ, కుమార ప్రియంలో ప్రజలకు అవగాహన కల్పించారు

## విద్యార్థులకు టైబెల్ట్, ఐడి కార్డుల వితరణ



**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ ఫిబ్రవరి 15** రాయికల్ మండలం శివాజీ నగర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులకు టైబెల్ట్, ఐడి కార్డులను ఉచితంగా పంపిణీ చేశారు.రామాజీపేట గ్రామానికి చెందిన పారేపల్లి మురళి–శోభరాణి దంపతులు ఈ సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు నవ్యశ్రీ, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి హుండీ లెక్కింపు





**కొడిమ్యాల:ఫిబ్రవరి15(తెలుగు వెలుగు).**కొడిమ్యాల మండలం లోని నల్లగొండ శ్రీలక్ష్మి నరసింహస్వామి బ్రహ్మోత్సవంలో (జాతర)భాగంగా శనివారం రోజున ఆలయంలో ఈవో వెంకన్న మరియు ఆలయ సిబ్బంది ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు నిర్వహించారు.హుండీ, టికెట్ల, వేలం ద్వారా వచ్చినటువంటి మొత్తం ఆదాయం 1714324/–రూపాయలు మరియు మిశ్రమ బంగారం 31గ్రాముల 900 మిల్లీలు,7 కిలోల 136 గ్రాముల మిశ్రమ వెండి వచ్చినట్లు ఆలయ ఈవో వెంకన్న తెలిపారు.

## పటేల్ కుంట పార్కులో బోరు పనుల పరిశీలన...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లో గల పటేల్ కుంట పార్క్ లో జరిగే అభివృద్ధి పనులలో భాగంగా శనివారం పార్క్ లో నీటి వసతులు సంబంధించి బోర్ వేస్తున్న పనులను సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ సభ్యులుతో కలిసి డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాట్లాడుతూ వీలైనంత త్వరలో పనులను పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పడిగేశ్వరరావు,చెన్నారావు,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అవినీతి ఆరోపణల్లో వాస్తవం లేదు


- పార్టీ మారనందుకే ఛైర్మన్ పై అవినీతి ఆరోపణలు
- అధికారులపై రాజకీయ ఒత్తిడి
- దీంతో పొంతన లేని విధంగా రికవరీ ఉత్తర్వులు



**తెలుగు వెలుగు ప్రతినిధి టేక్మాల్ మండల్ ఫిబ్రవరి 15:** టేక్మాల్: కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపిస్తున్నట్లుగా సొసైటీలో ఎలాంటి అవినీతి జరగలేదని, తనపై చేస్తున్న ఆరోపణలు కేవలం రాజకీయ దురుద్దేశ్యంతో చేస్తున్నవేనని టేక్మాల్ పీఏసీఎస్ ఛైర్మన్ యశ్వంత్ రెడ్డి పేర్కొన్నారు. సొసైటీలో రూ.23,34,933 అవినీతి జరిగిందని, అట్టి డబ్బును రికవరీ చేయాలని అధికారులు ఆదేశించారని, అవినీతికి పాల్పడిన ఛైర్మన్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఛైర్మన్ యశ్వంత్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వీరప్ప, పార్టీ నాయకులు శనివారం ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నట్లు సొసైటీలో ఎలాంటి అవినీతి జరగలేదన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన రూ.11,46,325 అవినీతి జరిగినట్లుగా చెప్పిందంట్లో ఏ మాత్రం నిజం లేదన్నారు. సొసైటీకి సంబంధించిన పాత గోదాం రిపేరు, ప్రహారిగోడ నిర్మాణం, సీసీ, నీటి సౌకర్యం కోసం వేసిన బోరు ఖర్చులను కొత్తగా నిర్మించిన భవనానికి సంబంధించిన బిల్లులో విచారణ అధికారులు చూపడం వల్లనే ఈ తేడా ఉందన్నారు. 2019లో పెట్రోల్ బంకు ఏర్పాటు కోసం తీర్మానం చేయడం జరిగిందని, 2020లో బంకు ప్రారంభించినట్లు చెప్పారు. పెట్రోల్ బంకు నిర్మాణం కోసం అయిన ఖర్చును ఎంబి ప్రకారమే బిల్లులు తీసుకోవడం జరిగిందన్నారు. అయితే బంకు నిర్మాణం పూర్తి చేసి, పెట్రోల్ తెచ్చినప్పటికి అమ్మకానికి అనుమతికి 18నెలలు ఆలస్యం కావడం, అదే సమయంలో పెట్రోల్ ధర తగ్గడం వల్ల వ్యత్యాసం వచ్చిందన్నారు. పెట్రోల్ బంకు నిర్వహణ అధికారులకు సంబంధించినది. పెట్రోలు ఎంత కొనుగోలు చేశారు, ఎంత అమ్మకం జరిగింది, మిగులు ఉన్న పెట్రోల్ ఎంతా అనేది పూర్తిగా లెక్కలు చూడకుండానే రూ.5,14,167 అక్రమాలు జరిగాయని చెప్పడం సరికాదన్నారు. రుణాలు ఇచ్చినప్పుడు రైతుల నుంచి షేర్ అమౌంట్ తీసుకునేది బ్యాంకు. దీనికి ఛైర్మన్ కు ఏమీ సంబంధం లేదు. రైతుల నుంచి 10శాతం కంటే ఎక్కువగా షేర్ అమౌంట్ తీసుకుంటున్న విషయం నాకు తెలియదన్నారు. కేవలం రాజకీయ దురుద్వేశ్యంతో చేస్తున్న ఆరోపణలు తప్ప ఇందులో ఏమాత్రం నిజం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరితే అవినీతి విచారణ ఉండదని, పార్టీలో చేరాలని తనపై ఎంతటి ఒత్తిడి చేసిన తాను పార్టీ మారే ప్రసక్తే లేదన్నారు. తాను కాంగ్రెస్ ఉన్న సమయంలో కనిపించని అవినీతి, బిఆర్ఎస్ లో చేరాక, అది కూడ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తెలిసిందా అన్నారు. రైతుల సమక్షంలో బహిరంగ సమావేశం నిర్వహించి అవినీతిపై చర్చిద్దామన్నారు. విచారణ పూర్తి స్థాయిలో లేదని, అసంపూర్తిగా ఉందన్నారు. లేనిపోని ఆరోపణలు చేస్తూ అభివృద్ధి పథంలో ఉన్న సొసైటీలో విచారణ పేరిట రైతులకు లోన్లు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ ఆగం చేసిందన్నారు. జిల్లాలోని సొసైటీలన్ని రూ.5లక్షల వ్యవయంతో భవనం కడితే గతంలో ఉన్న సొసైటీ ఛైర్మన్, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రూ.6.32లక్షల వ్యయంతో భవనం కట్టారని చెప్పారు. జిల్లాలో అంతట రూ.5లక్షలు ఐతే టేక్మాల్ లో మాత్రం రూ.6.32లక్షలు తీసుకున్నవాళ్లు అవినీతి గురించి మాట్లాడటమా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిక అధికారులపై ఒత్తిడి తెచ్చి చేయించనట్లుగా విచారణ ఉందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు భక్తుల వీరప్ప అన్నారు. పొంతన లేదని విధంగా ఉన్న రికవరీ ఉత్తర్వులే ఇందుకు నిదర్శనమన్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక ఇలాంటి అవినీతి ఆరోపణలు చేయడం శోచనీయమన్నారు.

## వల్లభనేని వంశీ నివాసంలో పోలీసుల సోదాలు

- ఆధారాల కోసం మొబైల్ ఫోన్లు స్వాధీనం...
- హైదరాబాదులోని మై హోమ్ భుజా కాంప్లెక్స్ లో వంశీ నివాసం...





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి,హైదరాబాద్:** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వల్లభనేని వంశీ కిడ్నాప్ కేసులో దర్యాప్తు ముమ్మరం చేశారు. ఆంధ్రప్రదేశ్ పోలీసులు హైదరాబాద్ లోని ఆయన నివాసంలో సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ కేసుకు సంబంధించి వంశీ ప్రస్తుతం జ్యుడీషియల్ రిమాండ్లో ఉన్నారు. ఆయన రిమాండ్ లో ఉండ గానే దర్యాప్తులో భాగంగా, విజయవాడ నుండి పోలీసు బృందాలు హైదరాబాద్ వెళ్లి "మై హోమ్ భుజా" కాంప్లెక్స్ లో వంశీ నివాసంలో సోదాలు నిర్వహిస్తున్నాయి. ఈ కేసుకు సంబంధించిన కీలకమైన ఆధారాలు వంశీ మొబైల్ ఫోన్ లో లభించవచ్చు అని అధికారులు భావిస్తున్నారు. ఈ ఆధారాల కోసం, వంశీ సెల్ ఫోన్ యాక్సెస్ చేయాలని కోరుతూ పోలీసులు ఇప్పటికే విజయవాడ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అదనంగా, అతని కస్టడీకి సంబంధించిన అభ్యర్థనలో దర్యాప్తులో కీలకమైన అంశంగా మొబైల్ ఫోన్ సూచనలు కూడా ఉన్నాయి.

## గ్రంథాలయం సందర్శించిన తాసిల్దార్



**తెలుగు వెలుగు ప్రతినిధి జగిత్యాల జిల్లా:** సీ.ప్రభాకర్ స్మారక గంధాలయం సందర్శించుటకు ఎమ్మార్వో ఇట్యాల కిషన్ కోరుట్ల మండల రెవెన్యూ అధికారి వచ్చినారు రిడర్స్ తో డీఎస్సీ DSC గ్రూప్లకు ప్రిపేర్ అయ్యే వాళ్ళతో మాట్లాడి వాళ్ళ చదువుల గురించి తెలుసుకొని తన అనుభవాన్ని వాళ్లకు తెలిపారు మంచిగా కష్టపడి చదువుకొని మాదారా ఉద్యోగాలు సంపాదించుకోవాలని కోరినారు చదువులో మీకు ఏవైనా పుస్తకాలు అవసరం వచ్చి ఉంటే మాకు తెలుపగలరని చెప్పారు అలాగే సీ.ప్రభాకర్ స్మారక గ్రంథాలయానికి మంచి పేరు తేవాలని తెలిపినారు విద్యార్థులకు గ్రూపు ప్రిపేర్ అయ్యేవారికి ఉచిత క్లాసులు నిర్వహించాలని అభివృద్ధి కమిటీకి కోరినారు నా సహాయ సహకారాలతో అభివృద్ధి కమిటీకి ఏమైనా అవసరం పడితే చెప్పమన్నారు అలాగే ఎమ్మార్వో కు చిరు సన్మానం చేశారు సీ.ప్రభాకర్ స్మారక గ్రంథాలయం అధ్యక్షులు రాస భూమయ్య, గౌరవ అధ్యక్షులు చెన్న విశ్వనాథం, (DHPS%) డి హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి లక్ష్మణ్, ఏఐటిసి భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి రామిల్ల రాంబాబు, సిపిఐ పట్టణ అధ్యక్షురాలు ఎన్నం రాధా, లైబ్రరీ కమిటీ ప్రధాన కార్యదర్శి గొడికే రాజ్ కుమార్,గ్రంథాలయ కమిటీ మెంబర్స్ సాంబార్ మహేష్, బీడీ కార్మిక సంఘం నాయకుడు ఎండి. మౌలానా, స్వేచ్ఛ సాహిత్య సేవాసమితి అధ్యక్షుడు రాస భూమయ్య,జేఏసీ రాష్ట్ర నాయకుడు పేట భాస్కర్, అలాగే DSC aspirants డీఎస్సీ ఆస్పిరంట్స్ కోసం విద్యార్థులు గ్రూప్ ప్రిపేర్ అయ్యేవాళ్ళు మణికంఠ, మణిదీప్, బండ్ల మమత, రాస గీత, స్వర్ణ, లావణ్య, రమ్య, మనోజ్,శ్రీను,రైల్వే/కోర్టు జాబ్స్ కోసం ప్రిపేర్ అయ్యేవాళ్ళు కిరణ్, తరుణ్, మహేష్

## సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలు

**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ ఫిబ్రవరి 15:** రాయికల్: మండలం మంగ్య నాయక్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని లోక్య నాయక్ తండాలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తండా పెద్దమనిషి భూక్య అర్జున్ నాయక్, కరోబార్ లావుడ్య కేవుడ్య దావు, అజ్మీరా మంగ్య నాయక్,తండా వాసులైన నునావత్ బలరాం నాయక్, భూక్య శంకర్ నాయక్, మలోత్ రాజు నాయక్, అజ్మీర భూమా నాయక్, భూక్య భిక్య నాయక్, లావుడ్య భూమా నాయక్, మాలోత్ బాపురావు నాయక్, మాలోత్ నాగరాజు, నునావత్ తిరుపతి, రాజు నాయక్, భరత్ నాయక్, కళ్యాణ్, వంశి, రాజెన్, రమేష్, చిన్ను తిరుపతి పాల్గొన్నారు.



## మైత్రి సివిల్ కన్స్ట్రక్షన్ లిజనింగ్ వర్క్స్ నూతన కార్యాలయమును ప్రారంభించిన అరికెపూడి గాంధీ



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలో దాసరి రాహుల్ ప్రదీప్, బుల్లెట్ రవి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మైత్రి కన్స్ట్రక్షన్స్ లిజనింగ్ వర్క్స్ కార్యాలయాన్ని శనివారం స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మైత్రి కన్స్ట్రక్షన్ యాజమాన్యం ముఖ్య అతిథులను శాలువాలతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టులుగా సమాజ శ్రేయస్సు కై పనిచేస్తూ మరొక అడుగు ముందుకు వేస్తూ కన్స్ట్రక్షన్స్ లిజనింగ్ వర్క్స్ ఆఫీసును ప్రారంభించి, సామాన్య ప్రజలకు అందుబాటు ధరల్లో కన్స్ట్రక్షన్స్ లోన్లు ఇప్పించి మరింత ముందుకు సాగాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఎల్లమ్మబండ ప్రాంతాన్ని ఎంచుకొని ఇలాంటి ఆఫీసు ఓపెన్ చేయడం సంతోషకరమని, ఆఫీస్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ నేత తెల్ల హరికృష్ణ ఆల్విన్ కాలనీ డివిజన్ కి సంబంధించిన వివిధ రాజకీయ నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, బస్తీ వాసులు, మహిళా నాయకురాలు, మిత్రులు శ్రేయోభిలాషులు జర్నలిస్టు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల పక్షాన న్యాయం జరగాలి: ఏఐటీయూసీ

**తెలుగు వెలుగు ప్రతినిధి జగిత్యాల జిల్లా:** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం నుండి తరలి వెళ్లిన బీడీ కార్మికులు ఏఐటీయూసీ జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడి మునుగురి హనుమంత్, జగిత్యాల జిల్లా ఎఐటిసి బిల్డింగ్ కనెక్షన్ వర్కర్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామిల్ల రాంబాబు, ఏఐటీయూసీ జిల్లా సహకార్యదర్శి ఎండి.ఉస్మాన్, జిల్లా టౌన్ ఇంచార్జ్ వెన్న మహేష్,సిపిఐ సీనియర్ నాయకులు చెన్న విశ్వనాథం, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు, సాంబార్ మహేష్, ఎన్నం రాధా, బీడీ కార్మికులను వివిధ గ్రామాల నుండి పోరుమళ్ళ,కట్లకుంట, మేడిపల్లి,కొండాపూర్, కాచారం,దేశాయపెట్, వెంకటరావుపేట్, భీమారం, కల్వకోట,రంగాపూర్,,వల్లంపల్లి,దమ్మన్నపేట తరలించడం జరిగింది ఈ గ్రామాల నుండి బీడీ కార్మికులను తీసుకురావడం జరిగింది గ్రామ కార్యదర్శులు మేడిపల్లి మండలం ప్రజానాట్యమండలి కళాకారులు పాల్గొనడం జరిగింది జనవరి 30న జరిగిన బీడీ కార్మికుల రాష్ట్ర మహాసభ మూడో మహాసభకు పద్మశాలి కులోన్నతి సంఘం కోరుట్లలో తీసుకురావడం జరిగింది అదేవిధంగా కార్మిక భవన నిర్మాణం బిల్డింగ్ కన్స్ట్రక్షన్ తాపీలు మేస్త్రీలు కూలీలు ఎలక్ట్రీషన్,సెంట్రింగ్ పని వాళ్లు ప్లంబర్స్,వడ్రంగి,ట్రయల్స్, మార్బుల్స్,పెయింటర్, సీలింగ్ కార్మికులు, వడ్డెర బండ కొట్టేవాళ్ళు,పునాది తీసేవాళ్లు, పిఓపి వాళ్లు, కూలి ఇటుక బట్టి కార్మికులు,వెల్డింగ్,టాక్టర్ డ్రైవర్స్,ఇసుక కూలీలు, డెకరేషన్స్ సిమెంట్, ఐరన్ డిపోలో పని చేసేవాళు అలాగే అమాలి కూలి వాళ్లు ఇలా అనేక కార్మిక రంగంలో ఉన్నవారు బిల్డింగ్ కన్స్ట్రక్షన్ పనిచేయువారు తదితరులు పాల్గొని అలాగే ఫిబ్రవరి 22న జగిత్యాల లో మేర సేవా సంఘం క్రాంతి భవన్ ఎదురుగా ధారక నగర్ జగిత్యాల జిల్లా ఈ సభను విజయవంతం చేయాలని కోరుచున్నాము



# వికారాబాద్ బ్రాంచ్‌లో భీమా చెక్కు పంపిణి

● కుటుంబానికి బీమా ధీమా ● బీమా ప్రతి కుటుంబానికి భద్రత కల్పిస్తుంది ● భీమా ప్రతి కుటుంబానికి ఎంతో ధీమా

● వికారాబాద్ బ్రాంచ్ మేనేజర్ సత్యనారాయణ



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15 తెలుగు వెలుగు** :వికారాబాద్ బ్రాంచ్ లోని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బీమా చెక్ పంపిణీ చేశారు. వికారాబాద్ బ్రాంచ్ మేనేజర్ సత్యనారాయణ మాట్లాడుతూ మన బ్రాంచ్ లో జీవిత బీమా చెక్కు కుమారి గొల్ల శ్రీజకు, అమృతమ్మ కి గ్రామం పులిపోనిపల్లి మండల్ అన్వాడ గొల్ల అనిత 22,000 ప్రీమియంను సేల్స్ ఆఫీసర్ నవాబ్ నర్సింలు బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ వినయ్ కుమార్ రెడ్డి పాలసీని కట్టించడం జరిగింది. గత మూడు సంవత్సరాల క్రితం పాలసీ తీసుకోవడం జరిగింది గత సంవత్సరం ఆగస్టు మాసంలో గుండెపోటుతో మరణించింది. ఆమెకు కుమారి శ్రీజకు 3,08,550 చెక్కు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ హైదరాబాద్ జోన్ డీజీఎం నరేందర్ వికారాబాద్ డివిజన్ శ్రీనివాస్ వికారాబాద్ బ్రాంచ్ ఏరియా మేనేజర్ సత్యనారాయణ చేతుల మీదుగా చెక్కు అందజేయడం జరిగింది.ప్రతి ఒక్కరూ జీవిత బీమా పొందడం వలన వారి కుటుంబానికి ఆర్థికంగా చాలా భద్రత ఆ కుటుంబానికి ఆర్థిక నిభద్రత ఏర్పడుతుంది కనుక ప్రతి ఒక్కరూ జీవిత బీమా కుటుంబ పెద్ద కు కచ్చితంగా తీసుకోవాలని సూచించడం జరిగింది. శ్రీరామ్ సిబ్బంది బ్రాంచ్ మేనేజర్ సత్యనారాయణ,బిడియం వినయ్ కుమార్ రెడ్డి,బిడియం రామచందర్, బిడియం సంజు,బీడీఇ మమత,బీడీఈ కుమార్,డెవలప్మెంట్ ఆఫీసర్స్ వెంకటయ్య నర్సింలు,కుమార్ రాజు,అనంతరెడ్డి,పోచయ్య సురేష్,అనిత, సత్యమ్మ,సేల్స్ ఆఫీసర్స్ అనురాధ అంజయ్య రాజు రవి వెంకటయ్య, సి పరమేశ్వర్, అరుణ్,కృష్ణారెడ్డి శ్రీనివాస్ పద్మ తుల్జమ్మ అరుణ్ శేఖర్ పవిత్ర మధు కిరణ్ జయ తదితరులు పాల్గొన్నారు.

# ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి స్వగృహంలో సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

● పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ ఫిబ్రవరి 15:** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారి స్వగృహంలో శనివారం రోజున సంత్ శ్రీశ్రీశ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా బోగ్ భండార్ కార్యక్రమంలో పాల్గొన్నా పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి బంజారా సోదరులకు సేవాలాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం డీసీసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీశ్రీశ్రీ సంగ్రామ మహారాజ్ కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి మరియు దేవదాస్ మహారాజ్ విచ్చేశారు అనంతరం వారికి శాలువాతో సన్మానించి వారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది అనంతరం వారు ర్యాలీగా రాజీవ్ గాంధీ చౌరస్తా వరకు వెళ్లి సేవాలాల్ మహారాజు గారి చిత్రపటానికి గజమాల వేసి అందరికీ సేవాలాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి తో పాటు శ్రీ సంగ్రామ్ మహారాజ్, దేవిదాస్ మహారాజ్, బంజారా సోదరులు, నాయకులు వారితోపాటు బంజారా యువకులు మరియు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు

# శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆదర్శప్రాయుడు...

● బంజారాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది...

● కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆదర్శప్రాయుడని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతిని పురస్కరించుకొని శనివారం కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని రమ్య గ్రౌండ్స్ లో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం హిందూధర్మం గొప్పతనం బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావునిగా భావిస్తారని, సేవాలాల్ మహారాజ్ జయంతి పురస్కరించుకుని ఫిబ్రవరి 15న సెలవు దినంగా తెలంగాణ ప్రభుత్వం ఫిబ్రవరి 2024లో ప్రకటించిందని గుర్తు చేశారు. సమస్త జీవకోటికి మాతృరూపం (తల్లిగా) వెలిసిన అమ్మభవాని గురించి అమ్మను పూజించాలని, కాని ఫలితం ఆశించవద్దని బంజారా లకు బోధించారని, సంత్ సేవాలాల్ మహారాజ్, హింస పాపమని, మత్తు, ధూమ పానం శాపం అని హితవు పలికి బంజారా జాతికే కాదు యావత్తు ఇతర కులాలకు ఆదర్శ మూర్తిగా నిలిచారన్నారు. సేవాలాల్ మహారాజ్ ఆనాడు బంజారా జాతి పరువు ప్రతిష్టల గురించి ముందుగానే ఊహించి అహింస సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించి చూపారనీ అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బి సంజీవరావు, మేకల మైకల్, రేష్మ, ఏం సి మెంబర్ పనింద్ర, గిరిజన సంఘ నాయకులు రాష్ట్ర కార్యదర్శి శ్రీరామ్ నాయక్, ధర్మ నాయక్, జిల్లా నాయకులు చిరంజీవి, శివ నాయక్, భాష, శివ, శ్రీను, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, రామకృష్ణారెడ్డి, నితిన్ గౌడ్, నజీర్ బాయ్, అక్బర్ బాయ్, గిరి నాయుడు, గిరిజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సేవాలాల్ నడి ఆడిన నేల నార్సింగి గడ్డ





**తెలుగు వెలుగు ప్రతినిధి పాపన్నపేట్ మండల్ ఫిబ్రవరి 15:** సంత్ శ్రీ శివలాల్ మహారాజ్ 1739 గుత్తి బళ్లారి అనంతపూర్ డిస్టిక్ రాంజీ నాయక్ తండలో జన్మించిన తర్వాత యావత్ భారతదేశం తన దగ్గర ఉన్న సంతతి తో కాలినడకతో తిరుగుతూ ఏడు పాయల అమ్మవారిని దర్శించుకుని అక్కడి నుండి మహారాష్ట్ర వెళుతూ పాపన్నపేట్ మండల్ నార్సింగ్ గ్రామం యందు మూడో రోజులపాటు తన దగ్గర ఉన్నటువంటి 3755ఆవులను ఒక్కడి స్థిర నివాసం ఏర్పరిచి పశువుల మేపడం జరిగింది ఈ నేల పుణ్యభూమి ఈనెల ధన్య భూమి ఈ నేలలో మనము ఈరోజు ప్రోగ్రాం నిర్వహించుకోవడం మన జన్మ ధన్యమైంది ఈ స్థలము ఎందు మనమందరము కలిసి సేవాలాల్ మారాజు యొక్క భవ్యమైన మందిరం ఏర్పరిచి తెలంగాణ రాష్ట్రానికి ఒక ఆదర్శంగా తీర్చిదిద్దాలని మెదక్ జిల్లా వాసులు ముంగి దేవగిరి మారాజ్ హనుమాన్ పిఠాధిపతి సంగ్రామ్ మహారాజ్ దేవిదాస్ మహారాజ్ చరణ్ మరాజ్ తెలుపడం జరిగింది మీరందరూ ఐక్యంగా బంజారా యొక్క శక్తిని చాటాలని సేవాలాల్ మహారాజ్ తెలుపుతున్నటువంటి అంశా మార్గాన్ని నడిచి ఓ సందిని పెంచుకొని గోవుని అమ్మగా భావించి పూజించి గోవు ద్వారా పంటల పండించి మనము తిన్నట్లయితే అందరికీ ఇచ్చినట్లయితే అంతకన్నా పుణ్యము ఏమి ఉండదు. ఈరోజులలో గోతారిత వ్యవసాయం లేక ఎన్నో రోగాలు వారిన పడి హాస్పటల్ పాలవుతున్నారు అందుకు ప్రతి ఒక్కరు ఇట్టి మందులను ఆవును పెంచుకొని ఉండాలని బంజారా వాళ్ళమందరము ఈ సూచన గమనించి ముందుకు సాగాలని తెలిపారు బంజారా మెదక్ జిల్లా అధ్యక్షుడు రమేష్ నాయక్ అలయ కమిటీ అధ్యక్షులు ఫుల్ సింగ్ నాయక్ సక్రు నాయక్ సేవలాల్ నాయక్ మెగావత్ విట్టల్ నాయక్ రెడ్యా నాయక్ మోహన్ నాయక్ చంద్రశేఖర్ నాయక్ అంగోత్ శ్రీను నాయక్ వివిధ తాండ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది

# అభివృద్ధికి ఓటేసి కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి: ఎమ్మెల్యే నల్లమిల్లి



**తెలుగు - వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** గత ఏడు నెలలుగా కూటమి ప్రభుత్వం చేసిన, రాబోయే రోజుల్లో చేయబోయే అభివృద్ధిని వివరించి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలంటూ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఓటర్లను కలిసి కోరారు. శనివారం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, కూటమి ఎన్నికల పరిశీలకులు చింతల రామకృష్ణ స్థానిక రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ అనపర్తి యూనిట్ కార్యాలయంలో పట్టభద్రుల ఓటర్లను, అంగన్వాడీ టీచర్స్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్లను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సాహాలు



**శంకర్పల్లి తెలుగు వెలుగు ఫిబ్రవరి 15:** సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల సందర్భంగా శంకర్పల్లి మండలంలోని మొకిలా తండా, కొండకల్ తండా, పొన్నగుట్ట తండా, కాకర్లగుట్ట తండా నుండి భారీ సంఖ్యలో బంజారా యువకులు మండలం మీదుగా ర్యాలీ నిర్వహించి శంకరపల్లి ప్రధాన చౌరస్తాలో బాణాసంచలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు అనంతరం సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా శంకరపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సభావత్ రాజు నాయక్ మాట్లాడుతూ బంజారా బతుకులకు ఒక దారి చూపిన మహొన్నతుడు సంతు సేవాలాల్ మహారాజ్ అని అన్నారు, ఈ కార్యక్రమంలో ఇరుక్కుంట తండా సర్పంచ్ శంకర్ నాయక్, బంజారా నాయకులు బాబు నాయక్, కొండకల్ తండా శంకర్ నాయక్, నరేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంతు సేవాలాల్ జయంతి వేడుకలు గిరిజన ఆశ్రమ పాఠశాల టెక్మల మండల్



**తెలుగు వెలుగు ప్రతినిధి టెక్మాల్ మండల్ ఫిబ్రవరి 15:** సంత్ సేవాలాల్ 286 జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. గిరిజన ఆశ్రమ పాఠశాల టేక్మాల్ మండల్ పరిధిలోని లో జరిగిన సేవాలాల్ జయంతి వేడుకలకు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి గిరిజన అశ్రమ పాఠశాల వార్డెన్ లలిత మేడం మారుతి నరేందర్ మాట్లాడుతూ ఇక్కడ ఏర్పాటుచేసిన సేవాలాల్ చిత్రపటానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా లలిత మేడం మాట్లాడుతూ సేవాలాల్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయం అన్నారు. సేవాలాల్ బోధనలు ప్రతి ఒక్కరికి అనుసరణీయమన్నారు. విద్యార్థులు నాయకులు మహిళా నాయకురాలు పాల్గొన్నారు.



# మిర్జాగూడలో ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు





**తెలుగు వెలుగు ఫిబ్రవరి 15:** శంకర్పల్లి మండలంలోని మిర్జాగూడ గ్రామంలో ని ఇంద్ర రెడ్డి నగర్ లో సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాల సందర్భంగా మిర్జాగూడ, మియా ఖాన్ గడ్డ, ఇంద్రారెడ్డి నగర్ ఫేస్ 1, ఫేస్ 2 లో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా మిర్జాగూడ మాజీ వార్డు సభ్యులు గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో బంజారా యువకులు ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా బంజారా నాయకులు సేవాలాల్ మహారాజ్ ఆలయ అధ్యక్షులు గోపాల్ నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన బాటలో నడిచి ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలవాలని కోరారు, కార్యక్రమంలో ఆలయ ఉపాధ్యక్షులు ఎస్ రాజు నాయక్, నాయుకులు శారదా గణేష్ నాయక్, రాజు నాయక్, రాము నాయక్ నరేష్ నాయక్, గురులల్ నాయక్ తోపాటు బంజారా యువకులు పాల్గొన్నారు

# ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు







**తెలుగు-వెలుగు పెబ్బేర్:** గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలకు ఎటువంటి గ్రంథాలు ఆధారం లేకపోయినప్పటికీ ఆ జాతిలోని మహనీయులు ఇచ్చిన సందేశాలే మార్గదర్శకాలుగా వందల ఏళ్ల నుంచి ప్రత్యేక విధానంలో జీవిస్తున్నారని కంచిరావుపల్లి తాండ మాజీ సర్పంచ్ కుమారుడు లాలు నాయక్ పేర్కొన్నారు, సంత్ సేవాలాల్ 286వ జయంతిని పురస్కరించుకొని వనపర్తి జిల్లా పెబ్బేరు మండల పరిధి కంచురావుపల్లి తాండ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా కంచిరావుపల్లి తాండ నుంచి నాటవెల్లి తండా,నాటవెల్లి గ్రామం వరకు ట్రాక్టర్ లోని ర్యాలీ నిర్వహించి నాటవెల్లి గ్రామం నుండి పెబ్బేరు సుభాష్ చౌరస్తా వరకు ర్యాలీలు, నృత్యం,ప్రదర్శనలు, బొడ్డెమ్మలు, కోలాటాలు, నిర్వహించారు.అనంతరం లాలు నాయక్ మాట్లాడుతూ తొలత అడవులకే పరిమితమైన గిరిజన పుత్రులుగా పిలువబడిన గిరిజనుల వారిలోనే మహానుభావుల వల్ల అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నామన్నారు. గిరిజనుల అభివృద్ధి కృషిచేసిన వారిలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఒకరన్నారు. బెల్లం,బియ్యం, పప్పు,నెయ్యినీ ఉపయోగించి తయారు చేసిన పదార్థాలను నైవేద్యంగా సమర్పించారని ఆయన అన్నారు, ఈ జయంతి వేడుకలో కంచిరావుపల్లి తండా గిరిజనలు పెద్ద ఎత్తున పాల్గొనడం సంతోషకరమని వారున్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# వర్షం వస్తే పంటలు పండించలేకపోతున్నాం...

**● ఉన్నది రెండు ఎకరాలు రిజిస్ట్రేషన్ పట్టా భూమి ● అద్దె భవనంలో జీవనం ● ఆర్థికంగా అప్పులు ఊబిలో కూరికపోయిన ● పేద రైతు వేమన తిరిపోయి నాయుడు ఆవేదన**

**● అధికారులు ఆదుకోండి అంటున్న వైనం**

**ఓబులవారిపల్లి ,ఫిబ్రవరి 15(తెలుగు వెలుగు):** రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం బికముపల్లి గ్రామానికి చెందిన పేద రైతు రెక్కాడితే గాని డొక్కాడని వేమనతిరిపోయిన నాయుడు ఆవేదన మన జన ప్రగతి న్యూస్ తో పంచుకున్నాడు శనివారం ఆయన మాట్లాడుతూ ఓబులవారిపల్లి మండల శివారి గ్రామం చిట్వేలి మండలంలో రెవెన్యూ పొలం కేఆర్ రెవెన్యూ పొలంలో సర్వేనెంబర్ 51-4 మరియు 51-4/2.3 సర్వే నెంబర్లలో మొత్తం 1బీ51 సెంట్లు భూమి కలదు అదే గ్రామానికి చెందిన కొందరు నా రిజిస్టర్ భూమిలో రోడ్డు వేసి వర్షపు నీరు వచ్చినప్పుడు నా భూమి తగ్గుగా ఉండడంతో నీరు నిల్వ ఉండడం వల్ల పది సంవత్సరాలుగా నేను పంటలు పండించుకోలేక జీవిపురం ఓబులవారిపల్లి రెవిన్యూ పొలాలలో కౌలు రైతులుగా సంవత్సరానికి రైతులకు అద్దె చెల్లించి పంట పొలంలో కౌలుకు పంటలు వేసుకుని చిన్న వరం పాడు క్రాస్ రోడ్డులో అద్దె భవనంలో నివాసం ఉంటున్నానని నా బాధ ఎవరికి చెప్పుకోవాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు అటు ఇరిగేషన్ వారు ఇటు రెవెన్యూ అధికారులు నన్ను బంతిలా ఆడుకుంటూ నా జీవితాన్ని ఇబ్బందులకు పాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు అంతేకాకుండా కొంతమంది మా గ్రామస్తులే ఇలా నాపై పగలు పెంచుకొని వర్షపు నీరు మా పంట పొలాలు లేక వచ్చేలా మేము పంటలు పండించుకోలేక అప్పులు బాధలు ఊరుకు పోతున్నామని ఆయన వాపోతున్నారు కనీసం అధికారులు చర్యలు తీసుకొని వరుసపు నీరు బయటకు పంపించి మా పొలంలోపంట పంటలు పండించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులు కోరుతున్నామన్నారు రైల్వే కోడూరు ఇన్చార్జి కూడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి నా పరిష్కారానికి మార్గాలు చూపుతారని ఆయనను కోరుకుంటున్నామన్నారు పలుమార్లు ఇరిగేషన్ అధికారులకు సమస్యను విన్నవించిన పట్టించుకోలేదని చిట్వేలిలో బికమ్మపల్లి పంట పొలాల్లో నా భూమి ఉందన్నారు పలుమార్లు చిట్వేలు మండలం తాసిల్దార్ కూడా వినతి పత్రం అందించామని వారు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్నారు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వంలో నాకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే ఆర్వో శ్రీధర్ మరియు ముక్కా వరలక్ష్మి నా సమస్యను పరిష్కరించి నాకు దారి



చూపుతారని వారిని కోరుకుంటూ ఉన్నామన్నారు

# పుట్లూరు నారాయణమ్మ నేత్రదానం ఇద్దరు అంధులకు వెలుగు



**లింగాల ఫిబ్రవరి 15(తెలుగు వెలుగు):** మండలం ఇప్పట్ల గ్రామానికి చెందిన పుట్లూరు నారాయణమ్మ (80 సంవత్సరాలు) మరణించడం తో ఆమె కుమారులు వెంకటరామి రెడ్డి, అంకాల్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, కుమార్తె ఈశ్వరమ్మ, కోడళ్ళు లక్ష్మీదేవి, అరుణ, శ్రీలత లు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లకు సమాచారం ఇవ్వడం తో నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతురాలి గ్రామానికి వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ కుటుంబం లోని వ్యక్తి లేదా బంధువులు, సన్నిహితులు ఎవరైనా మనిషి మరణానంతరం మట్టి లో కలిసి పోయే నేత్రాలు దానం చేయదలచిన వారు 9866727534,7093204537 లేదా 9966509364 లకు సమాచారం ఇస్తే పార్థివ దేహం వద్దకే వచ్చి నేత్రదానం సేకరించి చూపు కోల్పోయి అంధత్వం తో బాధ పడుతున్న అంధులకు చూపు ఇచ్చే బృహత్కార్యం ప్రతి కుటుంబ ఒక సంప్రదాయం గా అలవరచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు డిష్ వెంకట రెడ్డి, రామ్ నాథ్ రెడ్డి, గ్రామ పెద్దలు, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

# స్వర్ణాంధ్ర ప్రదేశ్ ర్యాలీ కార్యక్రమం



**తొండూరు ఫిబ్రవరి 15(తెలుగు వెలుగు):** మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రధాన ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి ఆధ్వర్యం లో నిర్వహించిన స్వచాంధ్ర,స్వర్ణాంధ్ర ప్రదేశ్ ర్యాలీ కార్యక్రమం లో విద్యార్థిని ,విద్యార్థుల తో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం నకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఆరిఫుల్లా,హెల్త్ ఎడ్యుకేటర్ మల్లయ్య, సాయి కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య వంత మైన సమాజం కోసం పరిసరాల పరిశుభ్రత ఎంతో అవసరమన్నారు. ఇంటి నుండి చెత్త ను శుభ్ర మైన పద్ధతిలో నిర్దేశించిన ప్రదేశం లో వేసి కంపోస్టు గా తయారు చేయవచ్చని తెలిపారు,పరిసరాల శుభ్రత మన బాధ్యత అని తెలిపారు. ఈ ఓ ఆర్ డి సాయి మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఇంటికి నీలి. ఆకుపచ్చ, ఎరుపు రెండు డబ్బాల ను ఇస్తామని. నీలం రంగు డబ్బా యందు తడి చెత్తను. ఆకుపచ్చ డబ్బా యందు పొడి చెత్తను.మరియు ఎరుపు రంగు డబ్బా యందు హానికర పదార్థాలను పంచాయతీ వారి వాహనము వచ్చినపుడు అంద చేయవలయును తెలిపారు దీని వలన అన్ని గ్రామాలు శుభ్రమవడం వలన ఆరోగ్య వంత మైన సమాజం సాధ్యమవుతుందని తెలిపారు. కావున ప్రజలు స్వచ్ఛా%శీ%ద్ర ప్రదేశ్ దిశగా అడుగువేయాలని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ మన లక్ష్యమని తెలిపారు. ర్యాలీ యందు పరిసరాల పరిశుభ్రత – పర్యావరణ భద్రత,సెల్ ఫోన్ వద్దు – మరుగు దొడ్డి ముద్దు. ఇంటిలో వ్యర్థాలను డస్ట్ బిన్ లోనే వేద్దాం అనే నినాదాలతో గ్రామంలో మానవ హారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎద్యుకెటర్ మల్లయ్య, ఈ ఓ ఆర్ డి సాయి,ఉపాధ్యాయులు కృష్ణా రెడ్డి,ప్రదీప్, అంగన్వాడీ సూపర్వైజర్ రమణమ్మ మరియు సిబ్బంది. వెలుగు సిబ్బంది, పంచాయతీ రాజ్ సిబ్బంది. ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు

# జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రాన్ని(డి.టి.సి) పరిశీలించిన ఎస్.పి ఈ.జి అశోక్ కుమార్



**కడప ఫిబ్రవరి 15(తెలుగు వెలుగు):** నగర శివార్లలోని పోలీస్ శిక్షణా కేంద్రాన్ని (డి.టి.సి) జిల్లా ఎస్.పి ఈ.జి అశోక్ కుమార్ శనివారం సందర్శించారు. శిక్షణ పొందుతున్న కానిస్టేబుల్ నుండి ఏ.ఎస్.ఐ స్థాయి సిబ్బందితో ముఖాముఖి మాట్లాడి పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. నిరంతరం వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకుంటూ మరింత సమర్ధవంతంగా విధులు నిర్వహించేందుకు సీనియర్ పోలీస్ అధికారులు, ఆయా రంగాల్లో లబ్ధప్రతిష్టులైన ఫ్యాకల్టీతో ఇస్తున్న ట్రైనింగ్ క్లాసెస్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని, సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే వారితో మర్యాదపూర్వకంగా, ఓదార్పు తో మాట్లాడి వారికి సాంత్వన కల్పించేలా వ్యవహరించాలని ఆదేశించారు. అనంతరం డి.టి.సి లోని కంప్యూటర్ ల్యాబ్, ప్రిన్సిపల్ కార్యాలయం, తరగతి గదులు, పరేడ్ గ్రౌండ్, బ్యారక్ లను పరిశీలించారు. సౌకర్యాలపై ఆరా తీశారు. సమస్యలేమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, పరిశీలించి పరిష్కరిస్తామని డి.టి.సి డి.ఎస్.పి అబ్దుల్ కరీం, ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్ రెడ్డి లకు సూచించారు. ఈ సందర్భంగా శిక్షణా కేంద్రంలో జిల్లా ఎస్.పి ఎర్ర చందనం మొక్కను నాటారు. కార్యక్రమంలో డి.టి.సి డి.ఎస్.పి అబ్దుల్ కరీం, ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్ రెడ్డి, ఆర్.ఐ శివరాముడు, సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు

**కడప రూరల్ ఫిబ్రవరి 15(తెలుగు వెలుగు):** రోడ్డు భద్రతపై వాహనదారులు, ప్రజలు, విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని పోలీసు అధికారులు సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా కడప జిల్లాలో రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్.పి ఈ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ల పరిధిలోని విద్యార్థినీ, విద్యార్థులకు, యువతకు, ఆటో, టాక్సీ, లారీ డ్రైవర్లకు, ద్విచక్ర వాహన దారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ హెల్మెట్‌లేకుండా ప్రయాణించడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుం డా వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం, సీటు బెల్టు ఉపయోగించకపోవడం, మొబైల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయన్నారు. పిల్లలపై చాలా గురుతర బాధ్యతలు ఉన్నాయని, వారి తల్లిదండ్రులు, అన్నదమ్ములతో సుఖసంతోషాలతో ఉండాలంటే వారి పెద్దలకు రోడ్డు భద్రతపై చెప్పాల్సిన అవసరం ఉందని అవగాహన కల్పించారు. విద్యార్థులు రోడ్ క్రాస్ చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.వాహనం నడిపేటప్పుడు వాహనానికి సంబంధించిన ఇన్సూరెన్స్ పత్రాలు, లైసెన్స్ లను చోదకులు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని అన్నారు. పౌరులందరూ రోడ్డు భద్రతా నియమాలకు కట్టుబడినప్పుడే ప్రమాదాలు అరికట్టవచ్చన్నారు. ఆటో, టాక్సీ డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని, యూనిఫామ్ ధరించాలని, క్రమశిక్షణతో వాహనం నడపాలన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లకూడదని తెలిపారు. పరిమితికి మించిన వేగంతో వాహనాలు నడపడం వల్లనే రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయన్నా రు. డ్రైవింగ్ చేసేటప్పుడు మానసిక, శారీరక ఏకాగ్రత ఎంతో అవసర మన్నారు. ఇతర ఆలోచనలతో, అతి వేగంతో వాహనాలు నడపరాదని సూచించారు.




# నేడు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కో - ఆర్డినేటర్ ఎస్.ఇర్ఫాన్ బాషా ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 15(తెలుగు వెలుగు):**ఆదివారం స్థానిక శ్రీనివాస్ నగర్ లోని బాలాజీ కళ్యాణ మండపంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఎస్.ఇర్ఫాన్ బాషా తెలిపారు. ఈ శిబిరంలో సాధారణ జబ్బులతో పాటు గుండె జబ్బులు, స్త్రీల వ్యాధులకు ప్రత్యేక పరీక్షలు ఉచితంగా నిర్వహించి, అవసరైన సలహాలు, మందులు అందజేస్తారని, బిపి, షుగర్, ఈసీజీ, టు డీ ఏకో పరీక్షలు, గుండె సంబంధిత సమస్యలున్న వారికి అవసరమైనచో ఖరీదైన యాంజియో గ్రాం పరీక్షలు కూడా చేయబడునని వివరించారు. సుప్రసిద్ధ వైద్యులు ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో వైద్య సేవకుడైన అందిస్తున్నారని తెలిపారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రొద్దుటూరు పట్టణం మరియు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# శివ స్వాములకు స్వాములకు అల్పాహారం బిక్ష ఏర్పాటు



**పులివెందుల ఫిబ్రవరి 15(తెలుగు వెలుగు):**పాదయాత్ర శివ స్వాములకు స్వాములకు అల్పాహారం బిక్ష ఏర్పాటు చేసిన ఏపీ రెడ్డి సంఘం కడప జిల్లా ఉపాధ్యక్షుడు యం జి సతీష్ కుమార్ రెడ్డిపులివెందుల కోతి సమాధి దగ్గర నుంచి ముద్దనూరు జమ్మలమడుగు మీదగా శివ స్వాములు శ్రీశైలానికి పాదయాత్రగా ఉదయం బయలుదేరారు వారికి ఏపీ రెడ్డి సంఘం కడప జిల్లా ఉపాధ్యక్షులు యం జి. సతీష్ కుమార్ రెడ్డి వారి పాదయాత్రలో పాల్గొని వారికి ఉదయం అల్పాహార భిక్ష ఏర్పాటు చేసి ఎటువంటి ఇబ్బందులు లేకుండా వారి పాదయాత్ర దిగ్విజయంగా జరగాలని ఆ శ్రీశైలం మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు

# తిరుపతిలో వజ్ర్ జ్యువెలరీస్, ఎగ్జిబిషన్ అండ్ సేల్స్ ఘనంగా ప్రారంభించారు

**- తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష**



**తిరుపతి ఫిబ్రవరి 15(తెలుగు వెలుగు):** ఎంపిక చేసిన ఆభరణాల పై మేకింగ్ చార్జీలు, వేస్టేజ్ పై యాభై శాతం తగ్గింపు ఇస్తున్నారు. తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా వున్న ఫార్చ్యూన్ కెన్సెస్ లో వజ్ర్ జ్యువెలరీ, ఎగ్జిబిషన్ అండ్ సేల్స్ ను నగర మేయర్ డాక్టర్ శిరీష శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో మోడల్స్ కలిగిన ఆభరణాలు ఈ ఎగ్జిబిషన్ లో వున్నాయని అన్నారు. మహిళలు తప్పకుండా విచేయాలని కోరారు. ఎగ్జిబిషన్ అండ్ సేల్స్ రెండు కలవని అన్నారు. నగర మేయర్ డాక్టర్ శిరీష ఎంపిక చేసిన ఆభరణాల పై మేకింగ్ చార్జీలు, వేస్టేజ్ పై యాభై శాతం తగ్గింపు ఇస్తున్నామనీ బిజినెస్ హెడ్ మైథిలి, మేనేజర్ సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమం లో నగర వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తడి, పొడి చెత్తను వేరు చేసి పంచాయతీ పారిశుధ్య కార్మికులకు అందించాలి

**- ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి**



**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 15(తెలుగు వెలుగు):** తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి పంచాయతీ పారిశుధ్య కార్మికులకు అందించాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రజలకు సూచించారు. శనివారం స్థానిక గోపవరం పంచాయతీ నందు స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, గోపవరం సర్పంచ్ మోషేతో కలిసి పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి పంచాయతీ పారిశుధ్య కార్మికులకు అందించాలని తెలిపారు. మన ఇంటి ముందర పరిశుభ్రంగా పెట్టుకోవాలని సూచించారు. మానవహారంగా ఏర్పడి స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, పంచాయతీ అధికారులు, విద్యార్థులు, నాయకులు లక్ష్మిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యూపీహెచ్సీలో స్వచ్ఛ దివస్ ర్యాలీ

**మంగళగిరి ఫిబ్రవరి 15(తెలుగు వెలుగు):** మంగళగిరి గణపతి నగర్లోని ఇందిరానగర్ యూపీహెచ్సీలో స్వర్ణాంధ్ర– స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్"లో భాగంగా హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో శనివారం తడి చెత్త, పొడి చెత్త గృహానికర వ్యర్థాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ శకుంతల హాజరయ్యారు. విద్యార్థులు, హెల్త్ సెంటర్ సిబ్బందితో అడిషనల్ కమిషనర్ శకుంతల, హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ పీ అనూష ప్రతిజ్ఞ చేయించారు.మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీమన్నారాయణ, ఏఎన్ఎంలు, ఆశాలు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రెవిన్యూ అధికారులు పనితీరు మెరుగుపరచుకోవాలి: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



**కడప ఫిబ్రవరి 15(తెలుగు వెలుగు):**రెవిన్యూ అధికారులు తమ పనితీరు మెరుగుపరచుకొని, అర్జీలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు బాధ్యతాయుతంగా, జవాబుదారి తనంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లోని సభా భవన్ లో పులివెందుల, జమ్మలమడుగు రెవెన్యూ డివిజన్ల పరిధిలోని తహసీల్దార్లు, డీటీలు, , వీఆర్వో,మండల సర్వేయర్ల తో రెవెన్యూ అంశాలు, వివిధ చట్టాలపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం(వర్క్ షాప్) జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డి.ఆర్.ఓ విశ్వేశ్వర నాయుడు,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ%ఔ% రెవిన్యూ సేవలలో వేగం, నాణ్యత, పారదర్శకత ముఖ్యమన్నారు. పనితీరులో ప్రమాణాలు పెంచుకోవాలన్నారు. ప్రజలతో కలిసి మెలిసి మమేకం కావాలని, చట్ట ప్రకారం మార్గదర్శకాలు మేరకు పని చేయాలని సూచించారు. వ్యవస్థలో లోపాలు సరిదిద్దుకొని ముందుకు వెళ్లగలిగినప్పుడే శాఖకు మంచి పేరు వస్తుందని అన్నారు. ఏలాంటి సమస్య అయినా కాలాతీతం చేయకుండా వేగంగా స్పందించి చట్టప్రకారం చర్యలు చేపట్టి నాణ్యతగా పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన దరఖాస్తులను ఆయా గ్రామాల వారిగా క్రోడీకరించుకోవాలని సూచించారు. ప్రతి వారం పిజిఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం పై ముఖ్యమంత్రి కార్యాలయం సమీక్ష చేస్తోందని, అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ కార్యక్రమంలో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించడమే మన బాధ్యత అని తెలియజేశారు. వేగంగా స్పందించి క్షేత్రస్థాయిలో వాస్తవాలను విచారణ చేసి చట్టప్రకారం చర్యలు తీసుకొని అర్జీలను నాణ్యతగా సమస్యను పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారంలో తీవ్ర జాప్యం చేయడం, నిర్లక్ష్యం వహిస్తే మాత్రం చర్యలు తప్పవని హెచ్చరించారు. భూముల అంశంలో నిబంధనలను దృష్టిలో ఉంచుకొని క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ చేసి చట్ట ప్రకారం పరిష్కరించాలని తెలిపారు. గ్రామస్థాయిలో గుర్తించిన అర్జీలను పరిష్కరించడానికి నిర్ణీత షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాల్లో రెవెన్యూ అధికారులు వారంలో నాలుగు రోజులు విజిట్ చేసి పూర్తి అవగాహనతో పరిష్కరించాలన్నారు. రెవిన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ ఎంక్వయిరీలు నిర్వహించేటప్పుడు సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది సమన్వయంతో కలసి పనిచేయాలన్నారు.జిల్లా కలెక్టరేట్ నుంచి ప్రతి ఒక్క మండల స్థాయి అధికారులపై పర్యవేక్షణ ఉంటుందని పేర్కొన్నారు.అలాగే ప్రభుత్వ భూముల ఆక్రమించుకునే వారిపై కఠిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు రెవెన్యూ అధికారులు అసైన్డ్ భూములు, ఆర్ ఓ ఆర్, పట్టాదారు పాస్ పుస్తకాలు,చట్టాలు తదితర అంశాలపై పూర్తి అవగాహన కలిగి పని చేయాలన్నారు. ఈ సమావేశంలో పులివెందుల ఆర్డీవో చిన్నయ్య,జమ్మలమడుగు ఆర్డీవో సాయి శ్రీ, పులివెందుల, ల్యాండ్స్ సర్వే ఎడి మురళీకృష్ణ,జమ్మలమడుగు డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు,డిప్యూటీ తహశీల్దార్లు, సర్వేయర్లు,వీఆర్వో లు,తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' మన అందరి బాధ్యత

**• జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. జి.వి. రమాదేవి**

**కడప ఫిబ్రవరి 15(తెలుగు వెలుగు):** వైఎస్ఆర్ జిల్లాను స్వచ్ఛరహితంగా రూపొందించేందుకు జిల్లా యంత్రాంగం చేపట్టిన 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమాల్లో తాము కూడా భాగస్వాములమే అని జీజీహెచ్ (రిమ్స్) సూపరింటెండెంట్ డా. జి.వి. రమాదేవి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి శనివారం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశాల మేరకు కడప జీజీహెచ్(రిమ్స్) ప్రాంగణంలో సూపరింటెండెంట్ డా. రమాదేవి ఆధ్వర్యంలో.. వైద్యులు, నర్సింగ్ సిబ్బంది వివిధ విభాగాల వైద్యాధిపతులు.. మూడవ శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమంలో భాగంగా కూలీన్ అండ్ గ్రీన్ చేపట్టారు.ఈ సందర్భంగా జీజీహెచ్ పరిసరాల్లో ఉన్న చెత్తను, ప్లాస్టిక్ ను ఏరి వేసి శ్రమదానం చేశారు. అలాగే ఈ సందర్భంగా ఆయా మెడికల్ విభాగ అధిపతులు కూడా వారి విభాగాలలో స్వచ్ఛ దివస్ పాటించి శుభ్రత కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డా. రమాదేవి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిశుభ్రమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతూ, దేశంలో అగ్రస్థానంలో నిలిపే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర దివస్" కార్యక్రమం అమలుకు ప్రత్యేక చర్యలు తీసుకుందన్నారు. ఈ క్రమంలో ప్రతినెలా మూడో శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా నెల కొకటి చొప్పున 12 మాసాలకు 12 అంశాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపోయారు అత్యవసర సేవల్లో ఒకటైన వైద్య రంగంలో తాము కూడా స్వచ్ఛ ఆంధ్ర సాధనలో భాగస్వాములై.. తమ వంతు బాధ్యతగా క్లిన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని అందరి సహకారంతో చేపట్టామన్నారు. జిల్లాలో పరిశుభ్రత పెంపొందించడానికి తమ వైద్య సిబ్బంది మొత్తం.. తప్పనిసరిగా ఈ చెత్త సేకరణ అలవాటు చేసుకుంటామని.. జిల్లాను స్వచ్ఛ జిల్లాగా రూపొందించడంలో తాము కూడా ప్రధాన భూమిక పోషిస్తామని మెడికల్ స్టాఫ్ అందరిచేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఆర్ఎంఓలు డా. వై.శ్రీనివాసులు, డా. రాజేశ్వరి, అడ్మినిస్ట్రేటర్ డా. యు. రంగస్వామి, డిప్యూటీ సిఎస్ఆర్ఎంఓలు డా. సునీత, డా. గీత, నర్సింగ్ సూపరింటెండెంట్లు మాధురీ లత, శ్రీకాంత, హెడ్ నర్సులు, నర్సింగ్ ఆఫీసర్లు, వివిధ విభాగాల వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# దత్తాత్రేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట

**కూకట్పల్లి:** కూకట్పల్లి భరత్ నగర్ కాలనీ హరిహర క్షేత్రం దేవస్థానంలో శనివారం దత్తాత్రేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణల మధ్య అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిగారు మరియు కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ గారు హాజరయ్యారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ఆలయంలో హోమం భక్తులకు అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కోసం, భక్తుల సౌకర్యార్థం నాగిరెడ్డి గారు ఒక భారీ ప్రణాళికను సిద్ధం చేసుకొని దాని కోసం నిరంతరం శ్రమిస్తూ మరెందరికో ఆదర్శంగా నిలిచారు అని ,తరచూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ పట్లోళ్ల నాగిరెడ్డి గారిని బండి రమేష్ గారు అభినందించారు. తన వంతు గా దత్తాత్రేయ ఆలయ అభివృద్ధికి రూ 50 వేల రూపాయలు బండి రమేష్ గారు ఇవ్వనున్నట్టు ప్రకటించారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి సత్యం శ్రీరంగం, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, లక్ష్మయ్యగారు, కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్ గారు,వెంకటేష్ యాదవ్, జగదీష్, లక్ష్మీనారాయణ ,సంతోష్ ,మూర్తి, రమేష్, నాగరాజు నాయుడు , పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వందలాదిగా భక్తులు పాల్గొని స్వామివారిని సేవించుకొని తీర్థప్రసాదలు స్వీకరించారు..



## లింగాలలో స్వచ్ఛ- ఆంధ్ర, స్వచ్ఛ- దివస్ అవగాహన ర్యాలీ



**లింగాల 15(తెలుగు వెలుగు):** ప్రతినెలా మూడోశనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని అధికారులు, ప్రజలభాగస్వామ్యంతో విజయ వంతం చేయాలని, లింగాల ఇంచార్జి ఎంపీడీవో లోకేశ్వరరావు పేర్కొన్నారు స్వచ్ఛాంధ్రలో భాగంగా ఈనెలలో సోర్స్ - రిసోర్స్ ఇతివృత్తంతో చేపట్టిన ఈకార్యక్రమంలో పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టడం, మనచుట్టూఉన్న పరిసరాలను శుభ్రంగాఉంచి, దోమలుపెరగకుండా చూడడం, మొక్కలపెంపకాన్ని విస్తృతంగా చేపట్టి, పర్యావరణ పరిరక్షణకు కృషిచేయడం ద్వారా మనఇంటినే కాకుండా,మొత్తం గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచినప్పుడే స్వచ్ఛాంధ్ర స్వప్నం సాకారం అవుతుందని, అదేవిధంగా అడవులను విచక్షణారహితంగా నరికివేయడంవల్ల, జంతువుల ఆవాసాలను ధ్వంసం చేయడం, అడవులలో నీటివనరులు లేకుండా చేయడం తదితర మానవ దుశ్చర్యల వల్ల చిరుతపులు లాంటి వన్యప్రాణులు మన ప్రాంతంలోకి చొరబడుతున్నాయని, స్వచ్ఛ-ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అటవీ పెంపకం పై శ్రద్ధ చూపాలని ఆయన తెలిపారుఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ - ఆంధ్ర స్వచ్ఛ-దివస్ కార్యక్రమంలో భాగంగా లింగాల మండలకేంద్రంలోని ఎగువలింగాల జిల్లాపరిషత్ హైస్కూలు నుండి మండలస్థాయి అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామంలో ర్యాలీ, మానవహారం నిర్వహించి, పచ్చదనం పరిశుభ్రత, క్లీన్లినెస్ డ్రైవ్ యొక్క ప్రాధాన్యతను వివరించడం జరిగిందిఈకార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో లోకేశ్వరరావు, ఈ వో ఆర్ డి ఫ్లోరెన్స్ ఫెబి, మండల విద్యాశాఖ అధికారి రామకృష్ణయ్య, లింగాల హైస్కూల్ హెడ్మాస్టర్ సాతుపాటి ప్రసాద్, దివ్యాంగుల విద్యాసహాయకులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్ రెడ్డి, ఉపాధి హామీ ఏపీవో గంగరాజు ,వెలుగు ఏపీఎం రామాంజనేయులు, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, మండలకార్యాలయ సిబ్బంది, అంగన్వాడీ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు

## కమనీయంగా పెద్దమ్మ తల్లి గ్రామోత్సవం



**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 15(తెలుగు వెలుగు):** మండలంలోని కొత్తపల్లె పంచాయతీ పరిధిలోని అమృతనగర్ లో వున్న మహా మహిమాన్విత శక్తి స్వరూపిని పెద్దమ్మ తల్లి జన్మదిన వార్షికోత్సవ వేడుకలలో భాగంగా చివరిరోజు శనివారం అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ మూలవిరాట్టుకు ప్రత్యేక పుష్పాలంకరణ, పూజలు, కుంకుమార్చనలు, హోమాలు నిర్వహించారు. మద్యాహ్నం అమృతనగర్ ప్రజల సహకారంతో అన్న ప్రసాదం వితరణ చేశారు. సాయంత్రం అమృతనగర్ పురవీధులలో అమ్మవారి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామానికి చెందిన బాలమునిరెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



## వాగ్దేవి కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర ప్రోగ్రాం

**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 15(తెలుగు వెలుగు):** మండల పరిధిలోని వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ బి సిద్దేశ్వర రావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 100 మంది విద్యార్థులు, అధ్యాపకులు నరసింహపురం గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొని పరిశుభ్రత, పర్యావరణం పై అవగాహనను పెంపొందించే లక్ష్యంలో అందరూ ఐక్యంగా నిలవాలని, వ్యర్థాల నిర్వహణ మరియు బాధ్యతాయుతమైన పారవేసే విధానాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం నరసింహపురం గ్రామం అన్ని వీధులలో తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ ను పరిశుభ్రంగా పచ్చదనంతో తీర్చిదిద్దడంలో తమ కృషిని కొనసాగిస్తామని పరిశుభ్రతను కాపాడుతామని మరియు సహజ మరియు సమాజ భాగస్వామ్యాన్ని ప్రేరేపించడానికి తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రామమోహన్ రెడ్డి, డాక్టర్ ఎం వి వి ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు రామాంజనేయ రెడ్డి శ్రీనివాసులు, డాక్టర్ కే సుబ్బరాయుడు, పెద్దశెట్టిపల్లె గ్రామ పంచాయతీ టిడిపి ఇన్చార్జి బోడెల బాబుల్ రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 19న ఇంటర్వ్యూలు

**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 15(తెలుగు వెలుగు):** కార్పొరేషన్ తరపున రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న యువతీ యువకులకు 19న ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని కమిషనర్ మల్లికార్జున ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన చంద్రన్న స్వయం ఉపాధి 2024-25 సంవత్సరానికి గాను ప్రొద్దుటూరు పురపాలక పరిధిలో గల యువతీ యువకులకు బ్యాంక్ రుణాలు (బిసి, ఇబిసి, కమ్మ, రెడ్డి, ఆర్య వైశ్య, క్షత్రీయ, బ్రాహ్మిన్, కాపు) డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా ఆన్ లైన్ దరఖాస్తూ చేసుకున్న వారు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ, కుల ధృవీకరణ ఒరిజినల్ సర్టిఫికేట్ తీసుకొని 19వ తేదీ ఉదయం 10.30 గంటలకు మునిసిపల్ ఆఫీస్ నందు ఇంటర్వ్యూలు నిర్వహించబడునని వివరించారు. కావున దరఖాస్తుదారులు ఇంటర్వ్యూకు తప్పక హాజరు కావలని సూచించారు.

## అనంత జిల్లా బిఎస్ఎఫ్ జవాన్ ఢిల్లీలో మృతి



**ఉరవకొండ ఫిబ్రవరి 15(తెలుగు వెలుగు):** అనంతపురం జిల్లా బ్రహ్మసముద్రానికి చెందిన బిఎస్ఎఫ్ జవాను లక్ష్మన్న(33) ఢిల్లీలో మృతి చెందారు. జమ్మూ కాశ్మీర్ కు విధుల నిమిత్తం భార్యా పిల్లలతో వెళుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఢిల్లీ స్టేషన్ కు రైలు వస్తుండగా భార్య మెడలో గొలుసు దొంగలాక్కెళ్లారు. దొంగ కోసం రైలు నుంచి దూకేయత్నంలో పక్క పట్టాలపై లక్ష్మన్న పడిపోయారు. అదే సమయంలో పక్క పట్టాలపై వస్తున్న రైలు ఢీకొనటంతో జవాను లక్ష్మన్న మృతి చెందారు. భార్యా పిల్లలు శోకసముద్రంలో మునిగిపోయారు.

## శ్రీశ్రీశ్రీ అనంతపురం గంగమ్మ జాతర సందర్భంగా మంత్రికి ఆహ్వానం

**రాయచోటి ఫిబ్రవరి 15(తెలుగు వెలుగు):** లక్కిరెడ్డిపల్లి మండలం, అనంతపురం గ్రామంలో మార్చి1,2 వ తేదీలలో జరిగే శ్రీ శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ జాతరకు హాజరుకావాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి గంగమ్మ జాతర నిర్వాహకులు శనివారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆహ్వాన పత్రిక అందజేశారు.గంగమ్మ జాతరలో బండలాగుడు పోటీలు, ఆర్కెస్ట్రా, చెక్కభజన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాలకు మంత్రి తప్పక హాజరు కావాలని వారు కోరారు. గంగమ్మ జాతరకు తప్పకుండా హాజరవుతానని మంత్రి వారికి తెలిపారు.



# ప్రతి బాలిక తనను తాను రక్షించుకోవాలి

● ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్.వనజ అక్కమ్మ

**బొమ్మనహాళ్ ఫిబ్రవరి 15(తెలుగు వెలుగు):** అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, వినూత్నంగా ఆలోచించి కౌమార దశలో ఉన్న బాలికల కోసం స్వయంగా రూపొందించిన"అనంత బాలికల రక్షణా కార్యక్రమం" కార్యక్రమాన్ని మిషన్ శక్తి కిషోరి వికాసం2 లో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వనజ అక్కమ్మ ఆధ్వర్యంలో బొమ్మనహాల్ మండల పరిధిలోని,కస్తూరి బాలిక విద్యాలయం,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉద్దేహాల్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోవిందవాడ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దర్గా హొన్నూర్ పాఠశాలలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది,చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కృష్ణమాచారి కార్యక్రమం గురించి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం ముందుగా మన జిల్లాలోనే ప్రారంభమైందని ఇదివరకు ఎప్పుడూ ఇలాంటి కార్యక్రమం మన జిల్లాలో జరగలేదని అన్నారు.బాల బాలికలందరూ కూడా సమాజంలో జరుగుతున్న దారుణాలన్నిటి గురించి అవగాహన కలిగి ఉండి వారి స్వీయ రక్షణ పై శిక్షణ నేర్చుకుని,భవిష్యత్తును ఆనందమయం చేసుకొని ఉన్నత శిఖరాలను అవరోహించాలని,జిల్లా పెద్దల ఆలోచన అని అన్నారు. మహిళలు తమను తాము ఎలా రక్షించుకోవాలో,ఈ కార్యక్రమంలో నేర్చుకుని ఇంటికి వెళ్ళాక మీ చుట్టుపక్కల వాళ్లకి మీ బంధువులకి ఇంట్లో వారికి కూడా మీరు ఇవన్నీ కూడా తెలపాలి,చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ అధికారి,లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ,50,000 మంది పిల్లలకు 100 స్కూల్ లలో ఈ కార్యక్రమం జరగబోతుందని, తెలిపారు.ఈ ప్రోగ్రాంలో అమ్మాయిలు అందరూ కూడా తప్పక,పాల్గొని పిల్లల హక్కుల గురించి స్వీయ రక్షణ గురించి నేర్చుకోవడం జరుగుతుందని తెలిపారు,అలాగే సైకలాజికల్ ఎంపవర్మెంట్ మరియు సేఫ్టీ అవేర్నెస్ గురించి తెలియజేయడం జరిగింది.అదేవిధంగా సెల్ఫ్ డిఫెన్స్ గురించి శ్రీ హరికృష్ణ,కరాటే కోచ్, కల్చరల్ ప్రోగ్రామ్ లో కళాజాత బృందం ఆర్డిటి,టీం వారు,చైల్డ్ రిలేటెడ్ చట్టాల గురించి స్కిట్ ద్వారా అవగాహనను కల్పించడమైనది.మరియు గ్రూప్ యాక్టివిటీస్,టీమ్ బిల్డింగ్,ఈ శిక్షణ శిబిరం ద్వారా సాధించదలచిన లక్ష్యాలు::పాల్గొనేవారిలో ఆత్మవిశ్వాసం మరియు ధైర్యాన్ని పెంచడం,వ్యక్తిగత పరిమితుల పట్ల అవగాహన పెంపొందించడం.భద్రతా సమస్యలపై మాట్లాడే సామర్థ్యాన్ని మెరుగుపరచడం. అనంతపురం బాలికలలో అవగాహన మరియు బలాన్ని పెంచే ప్రయత్నం.బాలికలు బలమైన వారిగా ఎదగాలని ప్రయత్నమే లక్ష్యంగా ముందుకెళ్లాలని,ప్రిన్సిపల్ కమలమ్మ తెలిపారు,గర్ల్ సేఫ్టీ క్లబ్ ఈ స్కూలు నందు ఏర్పాటు చేయడం జరిగిందని, తెలియజేశారు,ఈ కార్యక్రమంలో కనేకల్ సిడిపివో లక్ష్మీ ప్రసన్న,చైల్డ్ జిల్లా సమన్వయకర్త కృష్ణమాచారి, వన్ స్టాప్ సెంటర్ అడ్మిన్, శాంతమని ప్రిన్సిపల్ కమలమ్మ, సూపర్వైజర్లు శాంత కుమారి, ఈశ్వరమ్మ,అంజనమ్మ,కరాటే మాస్టర్ కృష్ణ,కళాజాత బృందం పురుషోత్తం మరియు కస్తూరిబా బాలికల విద్యాలయం అధ్యాపక బృందం పిల్లలు పాల్గొన్నారు,



## స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివాస్ పై ర్యాలీ



**చెన్నూరు, ఫిబ్రవరి 15(తెలుగు వెలుగు):** గ్రామపంచాయతీ నందు స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు, పంచాయతీ సిబ్బంది సచివాలయ సిబ్బంది, నోడల్ అధికారులతో శనివారం గ్రామపంచాయతీ నందు చెత్త సేకరణలో భాగంగా ఇంటింటికి వెళ్లి తడి చెత్త, పొడి చెత్త, హానికారక చెత్త గా వేరు చేసి ఇవ్వడం పైన మహిళలకు అవగాహన కల్పించడం జరిగింది.అదే విధం గా వివిధ వర్గాల ప్రజలు, ఉద్యోగుల తో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అందరితో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చెపించడం జరిగింది. తర్వాత ఎస్ డబ్ల్యూ పిసి లో చెత్త ఏ విధంగా ప్రాసెస్ చేస్తారో కూడా ప్రజలకు సవివరంగా తెలియజేయడం జరిగింది. అలాగే కొండపేట, బలిసింగాయపల్లి, ఉప్పరపల్లి, ముండ్లపల్లి, రాచినాయపల్లి, నజీర్ బేగ్ పల్లి, కొక్కరాయపల్లి గ్రామ పంచాయితీ లలో స్వచ్ఛ ఆంధ్ర– స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా రామనపల్లి గ్రామపంచాయతీలో కార్యదర్శి గురువేశ్వరరావు, స్థానిక నాయకులతో, సచివాలయ సిబ్బందితో కలసి ఇంటింటికి వెళ్లి పొడి చెత్త కు సంబంధించిన ప్లాస్టిక్ డబ్బాలను ఇచ్చి చెత్తను ఏ విధంగా వేరు చేయాలో ప్రజలకు అవగాహన కల్పించారు. శివాల పల్లి గ్రామపంచాయతీలోని హరిజనవాడలో సర్పంచ్ సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డుపైన ఉన్న దిబ్బలను పోలీసుల సహాయంతో జెసిబి లతో తొలగించడం జరిగింది. మండల వ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర– స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని అధికారులు సమర్థవంతంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ విజయ భాస్కర్, ఇఓ పిఆర్డి సురేష్ బాబు, వైద్యాధికారి డాక్టర్ బి. చెన్నారెడ్డి, ఏపీఎంవెంకటేష్,వెలుగు సీసీ లు, ఐసీడీఎస్ సూపర్వైజర్లు గుర్రమ్మ, నాగరత్నమ్మ, పంచాయతీ కార్యదర్శి శివ కుమార్ , గ్రామ పంచాయతీ సిబ్బంది, సచివాలయాల సిబ్బంది, డ్వాక్రా మహిళలు, అంగన్వాడీ కార్యకర్తలు, పారిశుధ్య సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శనివారం సందర్భంగా చల్లా రాజగోపాల్ యాదవ్ అన్నదానం



**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 15(తెలుగు వెలుగు):** టీడీపీ బీసీ నాయకులు, ప్రొద్దుటూరు కృష్ణలయ కమిటీ చైర్మన్ చల్లా రాజగోపాల్ యాదవ్ పరుల గురించి ఆలోచించే గుణం అభినందనీయమని ప్రజలు ప్రశంసించారు. టిడిపి బీసీ నాయకులు, ప్రొద్దుటూరు కృష్ణలయ కమిటీ చైర్మన్ చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం సందర్భంగా స్థానిక కొర్రపాడు రోడ్డు లోని పాత బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. దాదాపు 1000 మందికి భోజనాన్ని అందజేశారు. అనంతరం పాల్గొన్న ప్రజలు మాట్లాడుతూ ప్రస్తుతం కాలంలో తాము, తమ కుటుంబ సభ్యుల గురించి ఆలోచించే వారే అధికమైన తరుణంలో పేద, మధ్య తరగతి ప్రజల గురించి ఆలోచించే చల్లా రాజగోపాల్ యాదవ్ లాంటి వ్యక్తులు చాలా అరుదుగా వుంటారని కొనియాడారు. ప్రతి రోజు ప్రొద్దుటూరు పట్టణానికి ఎంతో మంది వివిధ రకాల పనుల నిమిత్తం వస్తుంటారని, వారిలో కొంతమంది పేదవారు హోటల్స్ కు వెళ్లలేక ఇబ్బందులు పడుతుంటారని, పట్టణంలో ఎంతో మంది అభాగ్యులు వుంటారని వారందరి కోసం ప్రతి శనివారం మైదుకూరు రోడ్డు లేదా కొర్రపాడు రోడ్డులో, పౌర్ణమి సందర్భంగా టూ టౌన్ బైపాస్ వద్ద అన్నదానం చేస్తున్న ఆయన సేవా నిరతి చాలా మందికి ఆదర్శమని వివరించారు. చల్లా రాజగోపాల్ యాదవ్ కు దేవుని ఆశీస్సులు వుండి మరింత కాలం ఈ కార్యక్రమం నిర్విరామంగా కొనసాగించే శక్తి ఆయనకు రావాలని ఆకాంక్షించారు. చల్లా రవిశంకర్ యాదవ్, నాయి బ్రాహ్మణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బలపనూరు శ్రీనివాసులు, మూరబోయిన శ్రీనివాస్ యాదవ్, చింతల రాఘవేంద్ర యాదవ్, సీతంపల్లి రమణ, బంగి శివ ప్రసాద్, టైలర్ ప్రసాద్, సోమాపురం చక్రవర్తి, ఏసునాథరెడ్డి పాల్గొన్నారు.

## డయాలసిస్ సెంటర్‌ను బారుగా మార్చిన వైనం

● ఆందోళన చెందుతున్న పేషెంట్లు ● అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు

**పులివెందుల ఫిబ్రవరి 15(తెలుగు వెలుగు):** డయాలసిస్ కేంద్రాన్ని బారుగా మార్చిన వైనం పులివెందులలో చోటుచేసుకుంది. డ డయాలసిస్ కేంద్రంలో మందు బాటిల్ చూసి పేషెంట్లు ఆందోళన చెందుతున్నారు. అధికారుల నిర్లక్ష్యంపై పూర్తి విమర్శలు వి నిపిస్తున్నాయి.పట్టణ పరిధిలోని పాత ప్రభుత్వ లో నెఫ్రో ప్లస్ అనే ప్రైవేటు సంస్థ కిడ్నీ వ్యాధిగ్రస్తులకు డయాలసిస్ నిర్వహిస్తుంది. మూడు నెలల క్రితం ముందు వరకు ఈ డయాలసిస్ సెంటర్లో ట్రీట్మెంట్ బాగా చేస్తున్నారని తెలిసి ప్రొద్దుటూరు, కడప, తాడిపత్రి సమీపాన ఉన్న వారు కూడా ఇక్కడికి వచ్చి డయాలసిస్ చేసుకుంటున్నారు. అటువంటిది ఇప్పుడు ట్రీట్మెంట్ సరిగా లేకపోవడం, రెస్పాన్సిబిలిటీ లేకపోవడం, డయాలసిస్ సరిగా చేయకపోవడం వంటివి జరుగుతుంది. డయాలసిస్ పేషెంట్స్ కావలసిన టాబ్లెట్స్, ఆక్సిజన్, బ్లడ్ లేవని చెప్పడంతో బయట కొనుగోలు చేసి తెచ్చుకొని ట్రీట్మెంట్ చేసుకోవాల్సిన పరిస్థితి ఇక్కడ ఉంది అంతే కాకుండా ఒక పేషెంట్స్ కు ఉపయోగించిన పరికరాలని మరల ఇంకొక పేషెంట్ కు వాడుతున్నారని పేషెంట్లు వాపోతున్నారు. ప్రభుత్వం ఇచ్చే 10000/– రూపాయలు పెన్షన్ వారిచ్చే ట్రీట్మెంట్ కు ఏ మాత్రం కూడా సరిపోవడం లేదు. మరి కొంతమంది అయితే లక్షల ఖర్చు పెట్టుకున్న ఏమాత్రం ఫలితం లేదని చాలా బాధపడుతున్నారు. ప్రభుత్వం డయాలసిస్ కు కావాల్సిన సదుపాయాలన్నీ కల్పిస్తుంటే ఇక్కడ సిబ్బంది మాత్రం ఏవి లేవని అన్ని బయట నుంచి తెచ్చుకోమని చెబుతున్నారు. లక్షల కొద్ది ఖర్చు పెట్టుకుంటున్న ఫలితం లేకుండా పోతుందని బాధపడుతున్నారు.స్టోర్ రూమ్ లోకి వెళ్లి చెక్ చేయగా అక్కడ డయాలసిస్ మెటీరియల్ బదులు మందు బాటిళ్లు బీరు బాటిళ్లు దర్శనమిచ్చాయి.అక్కడున్న ఆక్సిజన్ సెంటర్లో పరికరాలు గాని సిలిండర్లు కానీ ఎంతో అధ్వాన పరిస్థితిలో ఉన్నాయని పేషంట్ల వాపోతున్నారు. అయితే టెక్నీషియన్ తాగారా, లేకుంటే ఇంచార్జ్ తాగాడో కానీ మద్యం మత్తులో పేషంట్ల ప్రాణాలు గాల్లో దీపం లాగానే అనిపిస్తుంది.. ఇందుకు ఉదాహరణ గత రెండు నెలల్లో సుమారుగా పదిమంది పైన పేషెంట్లు చనిపోయినట్లు సమాచారం. దీనిపైన విచారణ జరిపి సంబంధిత వారిపై చర్యలు తీసుకోవాలని పేషెంట్లు, బంధువులు కోరుతున్నారు.



## నేడు శ్రీ రంగనాథ స్వామి వారి కళ్యాణం గరుడ వాహనంపై ఊరేగిన శ్రీ రంగనాథుడు



**పులివెందుల ఫిబ్రవరి 15(తెలుగు వెలుగు):** పులివెందుల వెలసిన శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా నేడు ఆదివారం శ్రీదేవి భూదేవి శ్రీ రంగనాథ స్వామి వారి కళ్యాణోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ సుధీకర్ రెడ్డి, ఈవో వెంకటరమణలు పేర్కొన్నారు సర్కిల్ వద్దనున్న శ్రీ రంగనాథ స్వామి కాంప్లెక్స్ మండపంలో ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. గరుడ వాహనంపై ఊరేగిన శ్రీ రంగనాథ స్వామిశ్రీరన్నత స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం గరుడ వాహన సేవను శ్రీ రంగనాథ స్వామి వారికి నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక శ్రీ రంగనాథ సర్కిల్ పూలంగల సర్కిల్ నందు ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని కయా కర్పూరం సమర్పించారు అనంతరం శ్రీరంగనాథ స్వామి గరుడుడు పై అధిరోహించి పట్టణంలో పర్యటించారు ఈ సందర్భంగా భక్తులు స్వామివారిని భక్తిశ్రద్ధలతో ఆహ్వానించి పూజించారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సోమేపల్లి కృష్ణరాజశర్మ, శశిధర్ శర్మ ,నాగ ఫణింద్ర శర్మ, రాజ సింహాల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే లగిశెట్టి వివేకానందమూర్తి, తోటంశెట్టి జనార్ధన బాబు, శ్రీ రంగనాథ ట్రస్ట్ చైర్మన్ అల్లం చిన్న రంగనాయకులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాజ్ చిన్నపిల్లల హాస్పటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న సుగవాసి ప్రసాద్ బాబు



**రాయచోటి ఫిబ్రవరి 15(తెలుగు వెలుగు):** రాయచోటి పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ దగ్గర అన్నా క్యాంటిన్ ఎదురుగా "డాక్టర్ చక్రాల రాజ్ కుమార్ నూతనంగా ఏర్పాటుచేసిన "రాజ్ చిన్నపిల్లల హాస్పటల్" ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసినారు, ఈసందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ రాయచోటి పట్టణంలో అన్ని అధునాతన సదుపాయాలతో ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందేలా రాజ్ హస్పిటల్ ప్రారంభం కావడం సంతోషంగా ఉందన్నారు, డాక్టర్ రాజ్ కుమార్ కి శుభాకాంక్షలు తెలియజేసారు



## సైబర్ మోసాలపై పోలీసుల మేలుకొలుపు

- జోరుగా ఆటోలో ప్లెక్సీ ప్రచారాలు

**ఉరవకొండ ఫిబ్రవరి 15(తెలుగు వెలుగు):** సైబర్ మోసాలకు గురికా వద్దంటూ ఉరవకొండ పోలీసులు శనివారం ఉరవకొండలో అలాగే మండల పరిధిలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో ఆటోల్లో ఫ్లెక్సీ ప్రచారం నిర్వహించారు. సైబర్ నెరగాళ్లపై వారు అవగాహన పెంపొందించారు. ప్రముఖ కూడళ్లలో విస్తృత ప్రచారం నిర్వహించి సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించారు. ప్రచారంలో భాగంగా పూర్తి తెలియని నెంబర్ల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ ఎట్టి పరిస్థితుల్లో స్పందించకూడదని హితవు పలికారు. రుణ యాపు లను ఎట్టి పరిస్థితుల్లో వినియోగించవద్దన్నారు. బ్యాంకర్ మంటూ నమ్మబలుకుతూ ఓటిపి నంబర్ చెప్పాలని అడిగితే తగిన గుణపాఠం చెప్పాలన్నారు. అంతేకానీ ఓటీపీ ఎటువంటి పరిస్థితుల్లో చెప్పకూడదన్నారు. ఉద్యోగాల పేరిట సైబర్ నేరగాళ్ళు అవినీతి అక్రమాలకు పాల్పడుతుంటారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కల్లి బొల్లి మాటలకు తలొగ్గి ఫోన్లో డబ్బులు వేసి మోసాలకు గురికావద్దన్నారు మోసపోయిన బాధితులు సైబర్ హెల్ప్ లైన్ కు గాని తమను గానీ సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ జనార్ధన్ నాయుడు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవిలో జిల్లాలో త్రాగు నీటి సమస్య తలెత్తకుండా చూడండి

- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు, ఫిబ్రవరి 15(తెలుగు వెలుగు):** జిల్లాలో వేసవి కాలంలో త్రాగు నీటి సమస్య తలెత్తకుండా చూసుకోవా లని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా గాజులదిన్నె ప్రాజెక్ట్ డిఈఈ విజయ్ కుమార్ ను ఆదేశించారు.శనివారం గోనెగండ్ల మండలంలోని గాజులదిన్నె ప్రాజెక్ట్ ను కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం గాజుల దిన్నె ప్రాజెక్ట్ లో ఎన్ని టీఎంసీ ల నీరు అందుబాటులో ఉందని, ప్రాజెక్ట్ కింద ఎన్ని ఎకరాల ఆయకట్టు ఉంది అని కలెక్టర్ గాజులదిన్నె ప్రాజెక్ట్ డిఈఈ ని అడిగి తెలుసుకున్నారు. వేసవి కాలంలో జిల్లాలో త్రాగు నీటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలని కలెక్టర్ ప్రాజెక్ట్ డిఈఈ ని ఆదేశించారు.. హెచ్ఎన్ఎస్ఎస్ నుండి ప్రాజెక్టుకు నీటి విడుదల గురించి కలెక్టర్ ఆరా తీశారు.నీరు ఏమైనా తగ్గుతోందా అని నిత్యం మానిటర్ చేస్తూ ఉండాలని, ఒకవేళ నీటి డిశ్చార్జ్ ఏమైనా తగ్గితే వెంటనే తెలియచేయాలని కలెక్టర్ గాజులదిన్నె ప్రాజెక్ట్ డిఈఈ ని ఆదేశించారు.కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, గాజులదిన్నె ప్రాజెక్ట్ డిఈఈ విజయ్ కుమార్, గోనెగండ్ల తహసిల్దార్ కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం: కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి ఫిబ్రవరి 15(తెలుగు వెలుగు):** పరిసరాల పరిశుభ్రతతోనే అందరూ సంపూర్ణ ఆరోగ్యంగా జీవించగలమని, ప్రతి ఒక్కరు తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇవ్వాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. మూడవ శనివారం తిరుపతిలోని గిరిపురంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ పాల్గొని చెత్త వేరు చేసి ఇవ్వడం, పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. చెత్త ఉత్పత్తి పెరగకుండా జాగ్రత్తలు పాటించాలని, ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని అన్నారు. మీ ఇంటి వద్దకు వచ్చే తమ సిబ్బందికి తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ. ప్రసాద్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, పాల్గొన్నారు.



ఆదివారం, 16 ఫిబ్రవరి 2025

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# పంటల ఉత్పత్తి..ఎగుమతులపై కార్యాచరణ కావాలి !



భారతదేశంలో వాణిజ్యపంటలకు కొదువ లేదు. మనదేశ ప్రజలకు అవసరమైన అన్ని రకాల వాణిజ్య పంటలతో పాటు, ఉప్పులు,పప్పులు పండుతాయి. నూనెగింజలు పండుతాయి. అందులో పసుపు, మిర్చి, పత్తి, ధనియాలు, అల్లం, వెల్లుల్లి, వేరుశనగ, నువ్వులు, వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో పాలు రకరకాల వరిధాన్యం కూడా పండుతుంది. మన నేలలో ఈ పంటలకు అనువుగా ఉన్నాయి. నేలలకు అనువుగా మనకు నదులు, సరస్సులు ఉన్నాయి. క ష్టపడి పండించేందుకు అన్నదాతులు సిద్ధంగా ఉన్నారు. లేనిదల్లా ప్రోత్సాహం ఒక్కటే. అయినా అల్లుడి నోట్లో శని అన్నట్లుగా తిందామంటే తిండిదొరకని ఎన్నో కుటుంబాలను చూస్తున్నాం. దేశంలో పండుతున్న పంటను ప్రోత్సహించి, ప్రజలకు తిండిగింజల కొరత లేకుండా చేయడం ఒక ఎత్తు. వాణిజ్యపరంగా ఉత్పత్తి చేసేలా ప్రోత్సహించి విదేశాలకు ఎగుమతులు చేయడం మరో ఎత్తు. ఇలా ఒక్క వ్యవసాయంతోనే మన దేశ దరిద్రం తీరుతుంది. భూములు, వనరులు, మానవ వనరులు ఉన్నా ఉపయోగించే నైపుణ్యం ప్రభుత్వాలకు ఉండడం లేదు. అందుకే దేశీయంగా పంటలను ప్రోత్సహించడం లేదు. గిట్టుబాటు ధరలు కల్పించడం లేదు. దీనికితోడు అసవరమున్నా లేకున్నా అన్నీ దిగుమతి చేసుకునేం దుకు అలవాటు పడ్డాం. ఈ క్రమంలో దేశీంగా పసుపు, మిర్చి, పత్తి పంటలు విపరీతంగా పండుతున్నా ధరలు లేక రైతులు దిగాలు పడుతున్నారు. ప్రజలేమో ధరలు పెట్టి కొనలేక బాధపడుతున్నారు. ఈ వ్యత్యాసాన్ని గుర్తించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. పసుపు రెండు వేల సంవత్సరాలుగా ఒక అద్భుత ఔషధంగా, సౌందర్య సాధనంగా, వంటలలో ముఖ్యమైన దినుసుగా, వస్త్రాలపై అద్దకంగా ఉపయోగిస్తున్నారు. ముఖ్యంగా హిందువులు తమ నిత్యజీవితంలో



ఏ శుభకార్యమైనా పసుపుతోనే ప్రారంభిస్తారు. భారతదేశంలో పసుపు లేని ఇల్లు ఉండదని చెప్పడంలో అతిశయోక్తి లేదు. పసుపుతో పాటు మిర్చి, అల్లం వెల్లుల్లి కూడా వాణిజ్యస్థాయిలో పండించే సత్తా మన రైతులకు ఉంది. అలాంటి పసుపుకు బోర్డు కోసం రైతులు ఏళ్లుగా పోరాడాల్సి వచ్చింది. రైతు తలచుకుంటే పంట పండించడమే కాదు, పంటకి కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పించే బోర్డు ఎలా సాధించుకోవాలో కూడా తెలుసు. పసుపు బోర్డు సాధించి చూపించిన నిజామాబాద్ రైతులు దేశవ్యాప్తంగా ఎంతోమంది రైతులకు ఆదర్శంగా నిలిచారు. పసుపు బోర్డు కోసం 2006లో మొదలైన పోరాటం 2 దశాబ్దాలుగా అలుపెరగకుండా సాగింది. ఇకపోతే పంజాబ్, హర్యానా రైతులు కూడా పంటల గిట్టుబాటు ధరల కోసం ఏళ్లుగా పోరాడుతున్నారు. వారి వెనక రాజకీయ కోణాలు ఉన్నాయన్న విషయాన్ని పక్కన పెట్టి వారితో చర్చించి సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధి ప్రకటించడం లేదు. ఇకపోతే తెలంగాణలో పసుసు బోర్డు ఏర్పాటయ్యింది కనుక ఇక వారి కష్టాలు గట్టెక్కాల్సిన అవసరం ఉంది. పసుపు బోర్డును నిజామాబాద్‌లో ఏర్పాటు చేసుకోవడం ఓ రకంగా రైతుల విజయానికి నాంది అనుకోవాలి. పసుపు బోర్డు సాధనలో వారు చూపిన తెగువ ఎనలేనిది. 2019 లోకసభ ఎన్నికల్లో 178 మంది పసుపు రైతులు నిజామాబాద్ ఎంపీ గా పోటీచేయడానికి నామినేషన్ వేయడం. వీరికోసం ఏకంగా ఒక్కో బూత్‌లో 12 ఈవీఎం మిషన్లు వాడాల్సి రావండ వంటివన్నీ జాతీయస్థాయిలో సమస్యను చాటాయి. వీరు దాదాపు లక్ష ఓట్లు పొందడం ఆ ప్రాంతంలో పసుపు బోర్డు డిమాండ్ ఎంత బలంగా ఉందో అనడానికి నిదర్శనంగగా నిలిచింది. అంతే కాకుండా వారణాశిలో 30 మంది పసుపు రైతులు నామినేషన్ వేసి మోదీపై పోటీకి దిగారు. 2014 లోక్ సభ ఎన్నికల్లో కూడా దాదాపు 27 మంది రైతులు పోటీచేశారు. పొలాల్లో పంటలు పండించడమే కాదు, రాజకీయ చతురత కూడా ప్రదర్శించగలమని రైతన్నలు నిరూపించారు. అయితే రైతులు పోరాటాలుచేస్తే తప్ప సమస్యలు గుర్తించకుండా ప్రభుత్వాలు కల్లబొల్లి కబుర్లు చెబుతున్నాయి. ఇదే తరహాలో మిర్చి బోర్టు ఏర్పాటు చేయాలన్న డిమాండ్ కూడా ఉంది. నిజానికి రైతుల ఆకాంక్షల మేరకు బోర్టులు ఏర్పాటు చేయడో లేదా...పంటలకు గిట్టుబాటు ధరలు వచ్చేలా ప్రోత్సహించడం, ప్రజలకు అందుబాటులో ఉండేలా చేయడం ప్రభుత్వాల విధి. ఒక బోర్డుల ఏర్పటును పరిశీలిస్తే...కాఫీ ఉత్పత్తులు పెంచడానికి 1942లో బెంగళూరు కేంద్రంగా కాఫీ బోర్డును స్థాపించారు. రబ్బరులో శాస్త్రీయ, సాంకేతిక, ఆర్థిక పరిశోధనలు, మార్కెటింగ్‌ను ప్రోత్సహించడానికి 1947లో కేరళలోని కొట్టాయంలో రబ్బర్ బోర్డును స్థాపించారు.టీ ఉత్పత్తి, ఎగుమతులు పెంచడానికి 1954లో కోల్‌కత్తాలో టీ బోర్డును స్థాపించారు. టొబాకో ఎగుమతులు పెంచడానికి1976 లో ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరులో టొబాకో బోర్డు స్థాపించారు. కొబ్బరి ఉత్పాదకత పెరుగుదల, ఉత్పత్తుల వైవిధ్యీకరణపై దృష్టి సారించి దేశంలో కొబ్బరి ఉత్పత్తి, వినియోగం కోసం సమగ్ర అభివృద్ధి కోసం కోకోనట్ డెవలప్‌మెంట్ బోర్డును 1981లో కేరళలోని కొచ్చిన్ లో స్థాపించారు. ఇలా పంటల దిగుబడిని పెంచి, రైతులకు లాభాలు చేకూర్చడంతో పాటు, ఎగుమతుల ద్వారా ఆదాయం పెంచడం లక్ష్యంగా ఆయా బోర్డులను పెంచారు. అలాగే ఆయ పంటల ఉత్పత్తులపైనా ఇప్పుడు దృష్టి సారించాల్సి ఉంది. రైతులకు లాభం చేకూర్చేలా ఎగుమతులకు అనుకూల పరిస్థితులు సృష్టించడం, పంట నాణ్యతను మెరుగుపర్చడం, కొత్త వంగడాల అభివృద్ధి కోసం పరిశోధనలు నిర్వహించి సలహాలు అందించడం, పంట విస్తీర్ణాన్ని పెంచడం, అధిక దిగుబడుల కోసం కృషి చేయడం అవసరం. పసుపు సాగు, ఉత్పత్తి, ప్రాసెసింగ్, మార్కెటింగ్‌ను ప్రోత్సహించడం,పసుపు రైతుల ఆదాయాన్ని పెంచడంతోపాటు పసుపు ఔషధ ప్రయోజనాలపై అవగాహన పెంచడం కోసం తాజాగా పసుపు బోర్డు ఏర్పాటు అయ్యింది. ఈ బోర్డు ద్వారా రైతులకు పసుపు తవ్వకం, ఆరబెట్టడం, ఉడకబెట్టడం, డ్రై చేయడం, పాలిష్ చేయడానికి అవసరమైన యంత్రాలను రాయితీపై అందించడం జరుగుతుంది. పసుపు పంట విత్తిన తరువాత అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వడం, నాణ్యత, దిగుబడి పెంచేలా రైతులకు సహకారం అందిస్తుంది. ఇక పసుపు పంట మార్కెటింవిగ్ కోసం అంతర్జాతీయ కంపెనీలను తీసుకువచ్చే బాధ్యత సైతం బోర్డు తీసుకుంటుంది. పసుపు పండిస్తున్న 20 రాష్ట్రాల రైతులకు ప్రత్యేక లాభం చేకూర నున్నది. అయితే పంట ఏదైనా దేశీయంగా చవకగా లభించి, ఎగుమతుల ద్వారా రైతులకు ఆర్జన చేసి పెట్టేలా పంటల విధానాన్ని ప్రభుత్వాలు అనుసరించాలి. అప్పుడే గ్రామీణ ఆర్థిక వ్యవస్త బలోపేతం కావడంతో పాటు, దేశ ఆర్థిక పరిస్థితి కూడా మెరుగుపడగలదు.

# పసుపు ఎగుమతుల ద్వారా విదేశీ మారకం



## ● ప్రపంచ పసుపు ఉత్పత్తిలో 70శాతం భారత్‌దే ● మరిన్ని ప్రోత్సాహకాలు అందిస్తే దూసుకెళ్లడం ఖాయం

**నిజామాబాద్,ఫిబ్రవరి15:** నిజామబాద్ కేంద్రంగా పసుపు బోర్డుల ఏర్పాటైనందున ఇక పసుపును అంతర్జాతీ యంగా ఉత్పత్తి చేసి, ఎగుమతులు చేసేలా ప్రోత్సహించాల్సి ఉంది. ఇందుకు బోర్డు కార్యాచరణ కు దిగాలి. పసుపు బోర్డుకి సంబంధించిన ఈ విజయగాథ నిజామాబాద్ రైతుల పోరాట పటిమను, కృషిని, పట్టుదలని ప్రతిబింబిస్తోంది. దేశవ్యాప్తంగా ఇతర రైతులకు కూడా ఇది ఒక ఆదర్శంగా నిలిచింది. నిజామాబాద్‌తో పాటు జగిత్యాల, ఆదిలాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లో కూడా పసుపు విరివిగా పండుతుంది. ఎపిలోని కొన్ని ప్రాంతాల్లో కూడా పసుపు పండుతుంది. మన పసుపు ఎక్కువగా బంగ్లాదేశ్, యూఏఈ, అమెరికా, మలేషియాకి ఎగుమతి అవుతున్నది. కాగా, వ్యవసాయ విభాగానికి అందించే సబ్సిడీలు నేరుగా రైతులకు చేరాల్సిన అవసరం ఉంది. రైతులు, వ్యవసాయ పరిశ్రమల మధ్య లాభాలను సమానంగా పంచు కోవాలి. రైతులు వ్యవసాయానికి ఖర్చుచేసే ప్రతి రూపాయి దేశ ఆర్థిక వ్యవస్థను బలపరుస్తుంది. గత సంవత్సరం, 2023-24, భారతదేశంలో 3.05 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో 10.74 లక్షల టన్నుల ఉత్పత్తితో పసుపు సాగు చేయబడింది. ప్రపంచ పసుపు ఉత్పత్తిలో 70శాతంనకు పైగా భారతదేశం పండిస్తోంది. మన దేశంలో 30 రకాల పసుపు ఉత్పత్తి అవుతోంది. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద పసుపు ఉత్పత్తిదారు, వినియోగదారు, ఎగుమతిదారు. ప్రపంచ వాణిజ్యంలో భారతదేశం 62శాతం కంటే ఎక్కువ వాటాను కలిగి ఉంది. 2023-24లో, 226.5 మిలియన్ డాలర్ల విలువైన 1.62 లక్షల టన్నుల పసుపు ఉత్పత్తులు ఎగుమతి అయ్యాయి. భారతదేశం నుంచి పసుపు ఎగుమతులు 2030 నాటికి బిలియన్ డాలర్లకు పెరుగుతాయని అంచనా. ఇకపోతే పసుపుబోర్డుకు ముందు స్పైసెస్ బోర్డు అన్నారు. నిజానికి దీనిని 1987 కేరళలోని కొచ్చిన్ లో 52 సుగంధ ద్రవ్యాలు, మసాలా ఉత్పత్తుల ఎగుమతిని ప్రోత్సహించడానికి, అభివృద్ధి చేయడానికి స్థాపించారు. పసుపు కూడా స్పైసెస్ బోర్డు పర్యవేక్షణలో ఉండేది. కానీ అంత ప్రాధాన్యం ఉండేది కాదు. కాబట్టి ప్రత్యేక బోర్డు సాధనకు 2019 లోక్ సభ ఎన్నికల్లో బాండ్ పేపర్ రాసి ఇచ్చిన బీజేపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ ను గెలిపించి, పసుపు రైతుల గళం ఢిల్లీలో వినిపించాలనుకున్నారు. 2020లో కేంద్రం నిజామాబాద్‌లో స్పైసెస్ బోర్డు ప్రాంతీయ కార్యాలయం, ఎక్సటెన్షన్ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. ఈ సెంటర్ 'ట్రేడ్ ఇన్‌ఫ్రాస్టక్చర్ ఫర్ ఎక్స్‌పోర్ట్ స్కీమ్'ని అమలుపరుస్తూ పసుపు సాగుకు మౌలిక వసతులు కల్పిస్తూ ఎగుమతులకు పెంపొందించడానికి దోహదపడింది. కానీ, పసుపు రైతులు ప్రత్యేక బోర్డు కావాలని పట్టుబట్టారు. రైతుల అలుపెరగని పోరాటాన్ని గుర్తించి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాలమూరు ప్రజాగర్జన సభలో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. ఆ తర్వాత సంక్రాంతి పండుగ సందర్భంగా నిజామాబాద్ కేంద్రంగా పసుపు బోర్డు ప్రారంభో త్సవం చేశారు. ఇది ఓ విజయమైతే...రైతులు పంటలను పండించి, ఆదాయం పొందితే అంతకుమించిన విజయం ఉండదు.

# మిర్చి పంటకు దక్కని కనీస మద్దతు ధర



## ● మార్కెట్‌ను పంట ముంచెత్తినా కానరాని కొనుగోళ్లు ● పెట్టుబడుల రాక అన్నదాతల ఆందోళన

**గుంటూరు,ఫిబ్రవరి15:** గుంటూరు సహా ఖమ్మం, వరంగల్ జిల్లాలు మిర్చిపంటకు పెట్టింది పేరు. ఇక్కడ అతర్జాతీయ నాణ్యతలకు అనుగుణంగా మిర్చి పండుతోంది. అయితే ఏటా రైతులు మిర్చి బస్తాలను వేసుకుని మార్కెట్ యార్డుల్లో పస్తులు ఉంటున్నా ధరలు దక్కడం లేదు. ఈ క్రమంలో మిర్చిబోర్డు కూడా ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌ను ప్రభుత్వం పరిశీలించాలి. ఇప్పటికే పంటలు రాక మొదలయ్యింది. వరంగల్ ఎనుమాముల, ఖమ్మంయార్డులతో పాటు, గుంటూరు మిర్చియార్డుల్లో నిల్వలు గుట్టలుగా కనిపిస్తున్నాయి. గిట్టుబాటు ధర రాక, ఇళ్లల్లో నిల్వ చేసుకునేందుకు అవకాశం లేక ఈ ఏడాది మిర్చి రైతులు అల్లాడుతున్నారు. ఎకరాకు లక్షన్నర రూపాయల నుంచి రెండు లక్షల రూపాయల వరకు పెట్టుబడి అవుతోంది. 15 క్వింటాలు కూడా దిగుబడి రావడం లేదు. గిట్టుబాటు ధర లభించకపోవడం లేదు. దీంతో, తీవ్రంగా నష్టపోతున్నారు. గతేడాది ఫిబ్రవరిలో క్వింటాలుకు రూ.18 వేల నుంచి రూ.20 వేల వరకు ధర పలికింది. ప్రస్తుత ఏడాది రూ.9 వేలకు నుంచి రూ.13 వేల మించి ధర లభించడం లేదు. గత వారం రోజుల్లో క్వింటాలుకు రూ.3 వేలు తగ్గింది. అయినా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయి. వాణిజ్య పంటల్లో పొగాకు, తేయాకు, పసుపు తదితర పంటలకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ప్రకటిస్తోంది. మిర్చికి మాత్రం ప్రకటించడం లేదు. దీంతో, వ్యాపారుల దాయాదక్షిణ్యాలపై రైతులు ఆధారపడాల్సి వస్తోంది. 2018 నుంచి 2023 వరకు ధరలు మెరుగ్గా ఉన్నాయి. గత ఐదేళ్లలో సగటు ధర రూ.18 వేలకు తగ్గలేదు. గరిష్టంగా రూ.27 వేల వరకూ పలికింది. గతేడాది నుంచి ధరల తగ్గుదల ప్రారంభమైంది. మిర్చి ధరలో ఎంత భారీ వ్యత్సాసం ఎందుకు వచ్చిందో ప్రభుత్వం అధ్యయనం చేయాలి. సీజన్ మొదట్లోనే ధర తగ్గితే చివరికి ఎంత పతనం అవుతుందోనని ఆందోళనగా ఉంది. నష్టాలను భరించలేము. గిట్టుబాటు ధర కల్పించాలి.గతేడాది కనీస ధర రూ.12 వేల గరిష్ట ధర రూ.20 వేల వరకు వచ్చింది. ప్రస్తుత ఏడాది కనీస ధర రూ.9 వేలు, గరిష్ట ధర రూ.13 వేలు మాత్రమే వస్తోంది. తేమ శాతం, తాలు సాకులు చూపి ధరను రూ.7 వేలకు కూడా తగ్గించేస్తున్నారని రైతులు వాపోతున్నారు. ఎగుమతులు లేవని చెబుతున్న వ్యాపారులు రోజుకు లక్ష టిక్కిలు వచ్చినా కొనేస్తున్నారని, తాము పండించిన సరుకు అంతా ఎటుపోతుందోనని ప్రశ్నిస్తున్నారు. బహిరంగ మార్కెట్లో రిటైల్ ధర కిలో రూ.200 నుంచి రూ.220 వరకు పలుకుతుండడాన్ని వారు గుర్తు చేస్తున్నారు. వారం రోజులుగా యార్డుకు సగటున రోజు 90 వేల నుంచి లక్ష టిక్కిల వరకు సరుకు వస్తోంది. ధరల తగ్గుదలపై రైతులు జిల్లాలోని ప్రజాప్రతినిధులపై రైతులు ఒత్తిడి తేగా, స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం తమ ఆర్థిక పరిస్థితి బాగా లేదని రైతులను ఆదుకోవాలని సిఎం చంద్రబాబునాయుడు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల టిడిపి ఎంపిలు, ఆ పార్టీ పార్లమెంటరీ పార్టీ నాయకులు లావు శ్రీకృష్ణదేవ రాయలు ఢిల్లీలోని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కలిశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగం భరించాలని కేంద్రం ప్రతిపాదించింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేదని, మొత్తం కేంద్రమే భరించాలని ఎంపిలు కోరారు. ఈ అంశంపై ఇంతవరకూ కేంద్రం నుంచి స్పందన లేదు. తక్షణం క్వింటాలుకు రూ.12 వేలు తగ్గకుండా మార్కెట్ ఇంటర్ వెన్షన్ పథకం కింద సాయం కావాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. కేంద్రం ఇంతవరకు సానుకూలంగా స్పందించకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.15 వేలు ప్రకటించాలని వారు కోరుతున్నారు.



# బ్రియాన్ బెన్నెట్ అద్భుతమైన సెంచరీ

హరారే స్పోర్ట్స్ క్లబ్‌లో 21 ఏళ్ల యువ ఆటగాడు ప్రపంచం మొత్తాన్ని ఆశ్చర్యపోయేలా చేశాడు. అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి.. తన జట్టుకు మంచి విజయాన్ని అందించాడు. ఆ ఆటగాడు మరెవరో కాదు.. బ్రియాన్ బెన్నెట్. ఈ జింబాబ్వే యువ ఓపెనర్.. ఐర్లాండ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో అద్భుత సెంచరీ సాధించాడు. బెన్నెట్ తన బ్యాట్‌తో ఏకంగా 169 పరుగులు చేశాడు. దీంతో నిర్ణీత 50 ఓవర్లలో జింబాబ్వే 299 పరుగులు చేసింది. 103 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో సిక్సర్లు, ఫోర్ల వర్షం కురిపించాడు బెన్నెట్. బెన్నెట్ తన ఇన్నింగ్స్‌లో 3 సిక్సర్లు, 20 ఫోర్లు బాదేశాడు. అంటే అతడు తన ఇన్నింగ్స్‌లో బౌండరీల రూపంలోనే 98 పరుగులు చేశాడు. బెన్నెట్ ఒక్కడే కాదు.. కెప్టెన్ క్రెయిగ్ ఎర్విన్ కూడా అర్ధ సెంచరీ సాధించాడు. అతడు 61 బంతుల్లో 66 పరుగులు చేశాడు. జింబాబ్వే మిడిల్ ఆర్డర్ మాత్రం విఫలమైంది. సికందర్ రాజా 8 పరుగులు చేయగా, మాధవీరే కూడా 8 పరుగులు మాత్రమే చేయగలిగాడు. అయితే ఎర్విన్, బెన్నెట్ కారణంగా జింబాబ్వే 299 పరుగుల గౌరవ ప్రదమైన స్కోర్ చేయగలిగింది. ఐర్లాండ్‌పై బ్రియాన్ బెన్నెట్ 169 పరుగులు చేసి అరుదైన రికార్డు సృష్టించాడు. ఈ కుడిచేతి వాటం బ్యాట్స్‌మెన్ వన్డేలో 150 కంటే ఎక్కువ పరుగులు చేసిన అతి పిన్న వయస్కుడైన జింబాబ్వే ఆటగాడిగా నిలిచాడు. ఈ ప్రపంచ రికార్డు ఇంతకముందు పాల్ స్టిర్లింగ్ పేరిట ఉంది. ఈ ఐరిష్ ఆటగాడు కేవలం 20 సంవత్సరాల 4 రోజుల వయసులో 150 కంటే ఎక్కువ పరుగులు చేశాడు. దీంతో ఇప్పుడు ఆ రికార్డును బెన్నెట్ బద్దలు కొట్టాడు. జింబాబ్వే తరపున వన్డే సెంచరీ చేసిన అతి పిన్న వయస్కుడిగా కూడా బ్రియాన్ బెన్నెట్ సాధించాడు. ఈ ఆటగాడు 21 సంవత్సరాల 96 రోజుల వయసులో సెంచరీ కొట్టాడు.

# తొలి రోజునే సంచలనం..

- గుజరాత్ , బెంగళూరు జట్లమధ్య హోరాహోరి
- హై స్కోరింగ్ థ్రిల్లర్ గా ముగిసిన మ్యాచ్
- రిచా ఘోష్ సంచలన ఇన్నింగ్స్

మహిళా టీ20 టోర్నీ డబ్ల్యూపీఎల్ శుక్రవారం ప్రారంభమైంది. అయితే తొలి రోజునే సంచలనం నమోదైంది. టోర్నీలో అత్యధిక ఛేదన నమోదు కావడం విశేషం. గుజరాత్ జెయింట్స్-రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య జరిగిన మ్యాచ్ హై స్కోరింగ్ థ్రిల్లర్ గా ముగిసింది. తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ ఐదు వికెట్లకు 202 పరుగులు చేయగా, మర ఓవర్ మిగిలి ఉండగానే ఆర్సీబీ టార్గెట్ ను ఛేదించింది. ముఖ్యంగా రిచా ఘోష్ సంచలన ఇన్నింగ్స్ తో భారీ లక్ష్యాన్ని ఉఫ్ మని ఊదేసింది. రిచా తాజా ఇన్నింగ్స్ ను భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీతో పోలుస్తున్నారు. ధోనీ ఆటతీరును పోలినట్లుగా రిచా ఆడుతోందని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. వైట్ బాల్ క్రికెట్ లో గొప్ప ఫినిషర్ గా ధోనీ పేరు తెచ్చుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్ నుంచి తను రిటైర్ అయ్యి ఆరేళ్లు గడిచినప్పటికీ, ఇప్పటికీ ధోనీకి క్రేజ్ విషయంలో ఎలాంటి ఢోకా లేదు. తాజాగా రిచా ఆటతీరును ప్రశంసిస్తూ సోషల్ మీడియాలతో తమదైన శైలిలో కామెంట్లు పెడుతూ, లైకులు, షేర్లు చేస్తూ సందడి చేస్తున్నారు. మరికొందరు అభిమానులు ఒక అడుగు ముందుకు వేసి, ఇద్దరి ఆటగాళ్ల మధ్య పోలికలు ఏకరువు పెడుతున్నారు. ఇద్దరూ తూర్పు భారతానికి చెందినవాళ్లేనని, మిడిలార్డర్లో ఫినిషర్ పాత్ర పోషిస్తున్నారని పేర్కొంటున్నారు. జార?ండ్ రాజధాని రాంచీ ధోనీ స్వస్థలం కాగా, ఆ రాష్ట్రం పక్కనే ఉండే పశ్చిమ బెంగాల్లోని సిలిగురి రిచా ఘోష్ హోమ్ టౌన్. ఇక శుక్రవారం మ్యాచ్ లో ఒక దశలో ఆర్సీబీ ఛేజ్ చేయలేదని అంతా భావించారు. ఓవర్ కు 12కు పైగా రన్ రేట్ సాధించాల్సిన దశలో రిచా బ్యాట్ ఝుళిపించింది. డిఫెండింగ్ చాంపియన్ గా బరిలోకి ఆడిన తొలి మ్యాచ్ లోనే గెలుపొందింది. ఐపీఎల్లో ఆర్సీబీ అంటే తెలియని వారు ఉండరు. 2008 నుంచి ఆ జట్టు ఐపీఎల్లో ఆడుతోంది. ఆ సీజన్ నుంచే భారత స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ టీమ్ కు ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. ఒకేజట్టుకు 17 సీజన్లపాటు ఆడిన అతికొద్దిమంది ఆటగాళ్లలో కోహ్లీ ఒకడు. అయితే ఐపీఎల్లో ఆర్సీబీకి టైటిల్ మాత్రం అందని ద్రాక్షల మారిపోయింది. మూడుసార్లు ఫైనల్ కు చేరినా, ఒక్కసారి కూడా టైటిల్ సాధించలేక పోయింది. ప్రతి సీజన్ లో ఈ సాల కప్ నమ్దే అంటూ అభిమానులు జోష్ లో ఉండటం, ఆర్సీబీ కప్పు సాధించకుండా వెనుదిరిగడం ఆనవాయితీగా వస్తోంది. 2016 తర్వాత కనీసం ఫైనల్ కు కూడా చేరుకోలేక పోయింది. గతేడాది డబ్ల్యూపీఎల్ సీజన్ లో ఆర్సీబీ టైటిల్ సాధించి టీమ్ యాజమాన్యానికి టైటిల్ కరువు తీర్చింది. గత సీజన్ లో 142 స్ట్రైక్ రేట్ తో 257 పరుగులు చేసిన రిచా సత్తా చాటింది. దీని స్ఫూర్తితో పురుషుల జట్టు కూడా ఐపీఎల్ టైటిల్ పట్టేయాలని అభిమానులు కోరుకుంటున్నారు. డబ్ల్యూపీఎల్ లో తమ తదుపరి మ్యాచ్ ను ఈనెల 17న ముంబై ఇండియన్స్ తో ఆడనుంది.



# భారత క్రికెటర్లతో ఫ్రెండ్లీగా ఉండొద్దు

- పాక్ మాజీ వికెట్ కీపర్ మొయిన్ ఖాన్

భారత క్రికెటర్లతో ఫ్రెండ్లీగా ఉండవద్దని తమ క్రికెటర్లకు పాకిస్థాన్ దేశ మాజీ ప్లేయర్ చెబుతున్నాడు. ప్లేయర్ల పట్ల గౌరవం ఉంటే మంచిదే అని, అది ఫీల్డులో చూపించాల్సిన అవసరం లేదని పాక్ మాజీ వికెట్ కీపర్ మొయిన్ ఖాన్ అభిప్రాయ పడ్డాడు. భారత్ తో మ్యాచ్ లో ఎలా వ్యవహరించాలో మొయిన్ ఖాన్ తాజాగా ఒక ఇంటర్వ్యూలో తెలిపాడు. మైదానంలో భారత ఆటగాళ్లతో అంత కలివిడిగా ఉండాల్సిన అవసరం లేదని, అలా ఉంటే అది బలహీనతగా ప్రొజెక్టు అవుతుందని పేర్కొన్నాడు. భారత జట్టుతో తాము ఎన్నో మ్యాచ్ లను ఆడామని, ద్వైపాక్షిక సిరీస్ లు కూడా ఆడిన మైదానంలో ఫ్రెండ్లీగా ఎప్పుడు లేమని మొయిన్ ఖాన్ గుర్తు చేశాడు. తమ జనరేషన్లో చాలా దిగ్గజాలు భారత జట్టులో ఉండేవారని, వారితో ఆడినప్పుడు కేవలం ప్రత్యర్థులుగానే ట్రీట్ చేసేవాళ్లమని తెలిపాడు. అయితే ఇప్పుడు జరుగుతున్న భారత్, పాక్ మ్యాచ్ ల్లో ఫ్రెండ్లీనెస్ ఓవర్ అయిందని విమర్శించాడు. భారత ఆటగాళ్లు క్రీజులోకి రాగానే, వాళ్ల బ్యాట్లను తడిమి చూడటం, స్నేహపూర్వకంగా ఉండటం సరికాదని వ్యాఖ్యానించాడు. ఇలాంటి చేష్టలను వీక్ నెస్ గా ప్రత్యర్థి టీమ్ లు భావించే అవకాశముందని, అంతిమంగా జట్టు ప్రదర్శనపై ప్రభావం చూపించే అవకాశముందని అభిప్రాయపడ్డాడు. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ తమ దేశంలో ఆడకుండా దుబాయ్ లో ఆడుతున్న ఇండియన్ క్రికెట్ టీమ్ పై పాకిస్థాన్ లో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. 1996 తర్వాత పాక్ నిర్వహిస్తున్న ఐసీసీ టోర్నీ ఇదే కావడం విశేషం. అయితే ఈ టోర్నీలో టాప్ -8 టీమ్స్ పాల్గొంటుండగా, భారత్ తప్ప మిగతా అన్ని జట్లు పాక్ లో మ్యాచ్ లు ఆడుతున్నాయి. ఐసీసీ చొరవతో హైబ్రిడ్ మోడల్లో టోర్నీలో ఆడేందుకు భారత్ ఒప్పుకుంది. దీని ప్రకారం లీగ్ మ్యాచ్ లతోపాటు నాకౌట్ మ్యాచ్ లు (ఒకవేళ




చేరితే) దుబాయ్ లోనే భారత్ ఆడనుంది. తమ దేశంలో భారత్-పాక్ మ్యాచ్ ను చూద్దామని ఆశించిన పాక్ అభిమానులకు తాజా పరిణామం మింగుడు పడటం లేదు. సోషల్ మీడియా వేదికగా పలు డిమాండ్లు లేవనెత్తుతున్నారు. టోర్నీ ముగిసేవరకు భారత్ తో దూరంగా ఉండాలని, ఆటగాళ్లతో సఖ్యతగా మెలగవద్దని సూచిస్తున్నారు. ముఖ్యంగా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అండ్ కో తో ముచ్చట్లు, హగ్గులు పెట్టుకోవద్దని డిమాండ్ చేస్తున్నారు. తాజాగా మీడియాతో ఓ పాక్ ఫ్యాన్ మాట్లాడిన వీడియో వైరలైంది. ఈనెల 19న న్యూజిలాండ్-పాక్ జట్ల మధ్య పోరుతో మెగాటోర్నీ అధికారికంగా ప్రారంభమవుతుంది. 23న చిరకాల ప్రత్యర్థుల మధ్య పోరు జరుగుతుంది.

# విన్నింగ్ కెప్టెన్స్ లిస్ట్‌లో హిట్‌మ్యాన్ చేరతాడా?

- కప్పు గెలిస్తే భారత్ ఖాతాలో మూడో టైటిల్

ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఎడిషన్ ఫిబ్రవరి 19 నుంచి మార్చి 9 వరకు జరగనుంది. పాకిస్థాన్, యూఏఈ ఆతిథ్యం ఇస్తున్నాయి. చివరిసారిగా 2017లో ఛాంపియన్స్ ట్రోఫీ జరిగింది. చాలా ఏళ్లకు జరుగుతున్న టోర్నీ గెలవడానికి 8 టీమ్‌లు పోటీ పడుతున్నాయి. ఇప్పటి వరకు 8 ఛాంపియన్స్ ట్రోఫీలు ముగిశాయి. అందులో భారత్ రెండు గెలిచింది. ఈ సారి రోహిత్ శర్మ నేతృత్వంలో కప్పు గెలిస్తే భారత్ ఖాతాలో మూడో టైటిల్ చేరుతుంది. 1998లో మొదటి ఛాంపియన్స్ ట్రోఫీని ఐసీసీ నాకౌట్‌గా పిలిచారు. ఇది బంగ్లాదేశ్‌లో జరిగింది. హాన్సీ క్రోంజే నేతృత్వంలోని దక్షిణాఫ్రికా టైటిల్ గెలిచింది. ఫైనల్లో వెస్టిండీస్‌ను ఓడించింది. 2000లో కెన్యాలో జరిగిన ఫైనల్‌లో భారత్‌ను ఓడించి న్యూజిలాండ్ తొలి ఐసీసీ టోర్నమెంట్‌ను గెలుచుకుంది. అప్పుడు కివీస్ టీమ్ కెప్టెన్‌గా స్టీఫెన్ ఫ్లెమింగ్ వ్యవహరించాడు. 2002 ఛాంపియన్స్ ట్రోఫీ ఎడిషన్ శ్రీలంకలో జరిగింది. స్పష్టమైన విజేత తేలకుండా ముగిసింది. ఎందుకంటే భారత్, శ్రీలంక మధ్య జరిగిన ఫైనల్ వర్షం కారణంగా రెండు సార్లు వాష్ అవుట్ అయింది. దీంతో రెండు జట్లు ట్రోఫీని పంచుకున్నాయి. భారత్ కెప్టెన్‌గా సౌరవ్ గంగూలీ, శ్రీలంక కెప్టెన్‌గా సనత్ జయసూర్య ఉన్నారు. 2004 ఛాంపియన్స్ టోర్నమెంట్‌కు ఇంగ్లాండ్ ఆతిథ్యం ఇచ్చింది. బ్రియాన్ లారా కెప్టెన్సీలో వెస్టిండీస్ ఫైనల్‌లో ఇంగ్లండ్‌ను ఓడించి టైటిల్ గెలుచుకుంది. 2006లో రికీ పాంటింగ్ నాయకత్వంలో ఆస్ట్రేలియా ట్రోఫీ దక్కించుకుంది. ఫైనల్లో వెస్టిండీస్‌ను ఓడించింది. ఈ టోర్నీకి భారత్ ఆతిథ్యం ఇచ్చింది. 2009లో వరుసగా రెండోసారి ఆస్ట్రేలియా రికీ పాంటింగ్ కెప్టెన్సీలో టైటిల్ నెగ్గింది. దక్షిణాఫ్రికాలో జరిగిన ఫైనల్‌లో న్యూజిలాండ్‌ను ఓడించింది. 2013లో ఎంఎస్ ధోని నాయకత్వంలో భారత్ ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకుంది. బర్మింగ్‌హామ్‌లో జరిగిన ఫైనల్లో ఇంగ్లండ్‌ను భారత్ ఓడించింది. ఇంగ్లండ్, వేల్స్ వేదికగా జరిగిన 2017 ఎడిషన్ ఫైనల్‌లో పాకిస్థాన్ భారత్‌ను ఓడించి క్రికెట్ ప్రపంచానికి షాకిచ్చింది. సర్ఫరాజ్ అహ్మద్ నేతృత్వంలోని పాక్ ట్రోఫీ గెలిచింది.



# ముక్కోణపు వన్డే టోర్నీ ఫైనల్లో న్యూజిలాండ్ ఘనవిజయం

- ఓ రౌర్క్ కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్

సొంతగడ్డపై వచ్చేవారం నుంచి ప్రారంభం కానున్న ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో ఆతిథ్య పాకిస్థాన్ కు ఎదురుదెబ్బ తగిలింది. శుక్రవారం లాహోర్లోని గడాఫీ స్టేడియం వేదికగా జరిగిన ముక్కోణపు వన్డే టోర్నీ ఫైనల్లో న్యూజిలాండ్ చేతిలో ఐదు వికెట్లతో ఓడిపోయింది. టాస్ నెగ్గి తొలుత బ్యాటింగ్ చేసిన పాక్.. చాలా సాధారణమైన ప్రదర్శన చేసింది. బ్యాటింగ్ కు అనుకూలించిన పిచ్ పై పూర్తి కోటా కూడా ఆడకుండా 49.3 ఓవర్లలో 242 పరుగులకు ఆలౌటైంది. మహ్మద్ రిజ్వాన్ కెప్టెన్ ఇన్నింగ్స్ (46) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. విలియం ఓ రౌర్క్ (4-43) పాక్ బ్యాటింగ్ నడ్డి విరిచాడు. ఛేదనను న్యూజిలాండ్ 45.2 ఓవర్లలోనే ఐదు వికెట్లు కోల్పోయి 243 పరుగులు చేసి ఆడుతూ పాడుతూ పూర్తి చేసింది. డారిల్ మిషెల్ అర్థ సెంచరీ (57)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. నసీమ్ షాకు రెండు వికెట్లు దక్కాయి. ఓ రౌర్క్ కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్, సిరీస్ లో 219 పరుగులు ఒక వికెట్ తీసిన సల్మాన్ ఆఘాకు ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డు దక్కింది. మెగాటోర్నీ ఆరంభ మ్యాచ్ ఈ రెండు జట్ల మధ్యే జరుగుతుండగా, కివీస్ ఆత్మ విశ్వాసంతో బరిలోకి దిగనుంది. టోర్నీ గత మ్యాచ్ లో 353 పరుగుల టార్గెట్ ను ఛేజ్ చేసిన పాక్.. ఈ మ్యాచ్ లో 242 పరుగులకే ఆలౌటైంది. కివీస్ బౌలర్లు వరుస విరామాల్లో వికెట్లు తీయడంతో పాక్ ఏ దశలోనూ భారీ స్కోరు దిశగా సాగలేదు. రిజ్వాన్ తో పాటు, సల్మాన్ ఆఘా (45), తయ్యబ్ తాహిర్ (38) రాణించారు. బాబర్ ఆజమ్ (29) మరోసారి నిరాశ పరిచాడు. బౌలర్లలో మైకేల్ బ్రాస్ వెల్, కెప్టెన్ మిషెల్ శాంట్నర్ కు రెండు, నాథన్ స్మిత్, జాకబ్ డఫీకి తలా ఒక వికెట్ లభించింది.ఓ మాదిరి టార్గెట్ తో బరిలోకి దిగిన కివీస్ ఆరంభంలోనే ఎదురు దెబ్బ తగిలింది. ఓపెనర్ విల్ యంగ్ (5) త్వరగానే పెవిలియన్ కు చేరాడు. ఇక్కడి నుంచి కివీస్ బ్యాటర్లు ఓపికగా బ్యాటింగ్ చేస్తూ ఒక్కో పరుగు జత చేస్తూ ముందుకు కదిలారు. మరో ఓపెనర్ డేవన్ కాన్వే (48), వికెట్ కీపర్ బ్యాటర్ టామ్ లేథమ్ (56) అర్థ సెంచరీతో సత్తా చాటాడు. మాజీ కెప్టెన్ కేన్ విలియమ్సన్ (34) సమయోచితంగా ఆడటంతో వికెట్లు వరుస విరామాల్లో పడినా, కివీస్ ఇబ్బంది పడలేదు. బాధ్యతగా బ్యాటర్లంతా వ్యవహరించడంతో మరో 28 బంతులు మిగిలి ఉండగానే కివీస్ విజయం సాధించింది. ఈ టోర్నీలో అజేయంగా నిలిచిన న్యూజిలాండ్.. ఏకంగా కప్పునే గెలుచుకుని మెగాటోర్నీకి ముందు తన సన్నాహకాలను పటిష్టం చేసుకుంది. మిగతా బౌలర్లలో షాహిన్ షా ఆఫ్రిది, అబ్రార్ అహ్మద్,సల్మాన్ ఆఘాకు తలో వికెట్ లభించింది.





# ఓటీటీలో అకట్టుకున్న అమలాపాల్

**• టీచర్ పాత్రపై పలువురి ప్రశంసలు**

అమలాపాల్ కీలక పాత్రలో వివేక్ దర్శకత్వం వహించిన మలయాళ చిత్రం 'ది టీచర్'. రెండేళ్ల కిందట థియేటర్లలో విడుదలై మిశ్రమ స్పందనకు పరిమితమైంది. ఇందులో అమలాపాల్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్‌గా కనిపించింది. 2022 డిసెంబర్‌లో థియేటర్లలో విడుదలైన ఈ సినిమాకు మొదట మిశ్రమ స్పందన వచ్చినా తర్వాత పుంజుకుని హిట్ కేటగిరీలో చేరింది. ఇప్పుడు ఓటీటీలో దూసుకుపోతుంది. ఓటీటీ ప్రేక్షకులు ఈ సినిమా విపరీతంగా ఆదరిస్తున్నారు. ఓ టీచర్ తనకు అన్యాయం చేసిన నలుగురు స్టూడెంట్స్ పై ఎలా ప్రతీకారం తీర్చుకుంటుందన్న కథా ఆచఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు వివేక్. పక్కా మలయాళం మార్క్ రివేంజ్ థ్రిల్లర్ మూవీ నెట్ ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. రెగ్యులర్ రివేంజ్ థ్రిల్లర్ సినిమాలకు భిన్నంగా ఈ చిత్రం ఉంటుంది. ఇందులో దేవిక అనే టీచర్ పాత్ర అమలాపాల్‌కు చక్కని ప్రశంసలు తీసుకొచ్చింది. ఊహకందని క్లైమాక్స్ సినిమాకే హైలెట్ అయ్యింది. థ్రిల్లర్, రివేంజ్ థ్రిల్లర్ జానర్ మూవీస్ ఇష్టపడే వారికి ఈ సినిమా ఎక్కువ నచ్చుతుంది. ఇందులో హకీమ్ షా, చెంబన్ వినోద్ జోష్, మంజు పిళ్లై కీలక పాత్రలు పోషించారు. దేవిక (అమలా పాల్) ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్. ఓ రోజు స్కూల్లో ఈవెంట్ తర్వాత ఆమె తిరిగి ఇంటికి వెళ్తుండగా మరుసటి రోజు తన శరీరంపై ఉన్న గాయాలు చూసి షాకవుతుంది. అసలు ఆరోజు తనకు ఏం జరిగిందో తెలుసుకోవడానికి ఓ స్టూడెంట్ ఇంటికి వెళ్లగా.. అక్కడ భయంకరమైన నిజం తెలుస్తుంది. తనకు జరిగిన అన్యాయంపై ఆమె ఎలా పోరాడింది? కట్టుకున్న భర్త వదిలేసినా అత్త ఇచ్చిన ధైర్యంతో జరిగిన అన్యాయంపై ఎలా ఫైట్ చేసింది. ఆ అన్యాయానికి పాల్పడిన నలుగురు స్టూడెంట్స్‌పై ఎలా ప్రతీకారం తీర్చుకుంటుంది అన్నది కథ.



# పెద్దలమాట చద్దిమూట అంటున్న కంగనా రనౌత్

'పెద్దల మాట చద్ది మూట' అనే విషయం ఇప్పుడు తనకు అర్థం అయిందని బాలీవుడ్ ఫైర్‌బ్రాండ్ కంగనా రనౌత్ అన్నారు. సినీ, రాజకీయ రంగాల్లో క్షణం తీరిక లేకుండా ఉన్నారు. అంతే కాదు తాజాగా వ్యాపార రంగంలోకి అడుగు పెట్టారు. హిమాచల్‌లోని మనాలిలో కేఫ్‌ను ప్రారంభించారు. ఈ విషయాన్ని తెలుపుతూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. "నా చిన్ననాటి కల 'ది మౌంటెన్ స్టోరీ' హిమాలయాల నడిబొడ్డున వికసించింది. ఈ కేఫ్ కేవలం భోజనం చేసే ఒక ప్రదేశం కాదు.. నా తల్లి వంట గది సువాసనలకు నిలయం" అని రాశారు. ఈ సందర్భంగా నేషనల్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన చిన్నతనాన్ని, తన మాతృమూర్తి చెప్పిన మాటల్ని గుర్తు చేసుకున్నారు. 'ఒక మహిళగా ఇంటి పనులకు ఎక్కువ సమయం కేటాయించాలని అమ్మ ఎప్పుడూ చెబుతుండేది. ఊరగాయ, నెయ్యి తయారు చేయడం, కూరగాయలు ఎలా పండించాలో నేర్చుకోమని చెప్పేది. ఆ మాటల్ని పట్టించుకునే దాన్ని కాదు. అమ్మ తెలివితక్కువతనం తో చెబుతుంది అనుకునేదాన్ని. అవి నేర్చుకోవడం వల్ల ఏమీ ఉపయోగం ఉండదనుకున్నాను. దేశంలోనే చిన్న వయసులో ధనవంతురాలైన మహిళల్లో నేను ఒకదాన్ని అని అనుకునేదాన్ని. కానీ, ఆమె మాటలకు అర్థం ఏంటో ఇప్పుడు అర్థమైంది. నేను కేఫ్ ప్రారంభించాను. మా అమ్మ ఈరోజు ఎంతో సంతోషంగా ఉంది. నేను పరిణతి చెందానని, తెలివైనదాన్ని అయ్యానని అమ్మ భావిస్తోంది. పెద్దల మాట చద్ది మూట.. వారు చెప్పింది వినాలి, పాటించాలి అని ఇప్పుడు అర్థమైంది" అని కంగనా అన్నారు. వాలంటైన్స్ డే సందర్భంగా కంగనా ఈ బిజినెస్‌కు శ్రీకారం చుట్టారు.

# రష్మికపై కన్నడిల మండిపాటు

**- సొంత ఊరు చెప్పుకోవటానికి ఏంటీ సమస్య?**



పుష్ప సినిమాతో నేషనల్ క్రష్ మార్క్ తెచ్చుకుంది కన్నడ బ్యూటీ రష్మిక మందన్న. 'పుష్ప-2'తో పాన్ ఇండియా క్రేజ్‌ను దాటుకుపోయింది. ఇప్పుడు సౌత్‌తోపాటు నార్త్‌లోనూ హవా కొనసాగిస్తోంది. శుక్రవారం విడుదలైన 'ఛావా'తో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇటీవల ముంబయిలో జరిగిన ఓ ఈవెంట్‌లో ఆమె చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. ఆ వ్యాఖ్యలకు కన్నడిగులు రష్మికపై మండిపడుతున్నారు. "నేను హైదరాబాద్ నుంచి వచ్చాను. ఇక్కడి ప్రేక్షకులు నాపై చూపిస్తోన్న ప్రేమాభిమానాలు చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉంది" అని ఆమె అనడం ప్రస్తుతం చర్చనీయాంశమైంది. ప్రస్తుతం కర్ణాటకలో దీనిపై చర్చ నడుస్తోంది.. ఆమె వ్యాఖ్యలను పలువురు కన్నడ వాసులు తప్పుపడుతున్నారు. ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సోషల్‌మీడియాలో పోస్టులు పెడుతున్నారు. 'విరాజ్‌పేట్ రష్మిక సొంతూరు. హైదరాబాద్‌కు ఎప్పుడు వచ్చింది? ఈ విషయం మాకు తెలియలేదు..!', 'వేరే ప్రాంతాలకు వెళ్లినప్పుడు సొంతూరు గురించి చెప్పడానికి వచ్చిన సమస్య ఏమిటి?' అంటూ పలువురు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. గతంలో కన్నడిగులు ఆమెపై మండిపడ్డ సందర్భాలున్నాయి. కర్ణాటక, కొడగు జిల్లా విరాజ్‌పేటకు చెందిన రష్మిక 'కిరిక్ పార్టీ'తో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు రష్మిక. 'ఛలో'తో టాలీవుడ్‌కి పరిచయమైయ్యారు. ఇక్కడ వరుస విజయాలు అందుకున్న ఆమె స్టార్ హీరోయిన్‌గా జాబితాలో చేరిపోయింది. ఇప్పుడు అగ్ర హీరోల సరసన నటిస్తోంది. అంతే కాదు హిందీ పరిశ్రమలోనూ అవకాశాలు అందుకుంటోంది.



# రూ.100 కోట్ల బడ్జెట్‌లోకి వెళ్లిన తండేల్

యువసామ్రాట్ అక్కినేని నాగచైతన్య, సాయి పల్లవి హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం తండేల్. ఈ చిత్రానికి బ్లాక్ బస్టర్ డైరెక్టర్ చందూ మొండేటి దర్శకత్వం వహించారు. ఫిబ్రవరి 07 ఈ మూవీ భారీ అంచనాల మధ్య రిలీజ్ అయింది. ప్రస్తుతం పాజిటివ్ టాక్ తో దూసుకెళ్తోంది. విడుదలైన రెండు రోజుల్లోనే దాదాపు రూ.41కోట్లకు పైగా వసూలు చేసి రికార్డు నమోదు చేసిందీ మూవీ. అయితే తాజాగా 8 రోజుల్లోనే ఈ మూవీ రూ. 95.20 కోట్ల వసూళు రాబట్టి బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ హిట్ సొంతం చేసుకుంది. ఈ వీకెండ్ లోనే రూ. 100 కోట్లు కొల్లగొడుతుందని చిత్ర యూనిట్ అంచనా వేస్తోంది. దీంతో చైతూ రూ. 100కోట్ల క్లబ్ లోకి చేరనున్నట్లు సమాచారం అందుతోంది. ఇక ఈ సినిమాను గీత ఆర్ట్స్ బ్యానర్ పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాసు నిర్మించారు. ఈ చిత్రానికి దేవి శ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందించారు. ఇక ఈ మూవీలో డీ గ్లామర్ లుక్ లో చైతూ, సాయి పల్లవి కనిపించారు. చాలా సన్నివేశాల్ని ఎండలో, వానలో, సముద్రంలో 30 రోజులపాటు రాత్రింబవళ్లు కష్టపడి ఈ చిత్రం షూటింగ్ చేశారట. అందుకే సినిమాలో సముద్రం సన్నివేశాలు చాలా అద్భుతంగా వచ్చాయని ఇండస్ట్రీ వర్గాలతోపాటు సినిమా చూసిన ప్రేక్షకులు చెప్తున్నారు. నాగచైతన్య కెరీర్ లోనే అత్యధిక బడ్జెట్ తో ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్లు సమాచారం. దాదాపు రూ.90 కోట్లతో ఈ సినిమా రూపొందించినట్లు టాక్. అయితే ప్రస్తుతం పాజిటివ్ టాక్ తో సినిమా దూసుకెళ్తోంది. ఈ వారం వీకెంట్ పూర్తయ్యేనాటికి తండేల్ మూవీ రూ.100 కోట్ల క్లబ్ లోకి చేరుకుంటుందని సమాచారం.

# వరుస హిట్స్ దూసుకుపోతున్న సాయిపల్లవి

సెన్సేషనల్ బ్యూటీగా పేరు తెచ్చుకున్న బ్యూటీ సాయి పల్లవి. మలయాళ ఇండస్ట్రీ నుంచి వచ్చిన ఈ అమ్మడు తెలుగులో స్టార్ హీరోయిన్ గా రాణిస్తుంది. వరుసగా హిట్స్ అందుకుంటూ దూసుకుపోతుంది. నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలు చేస్తూ వరుసగాహిట్స్ అందుకుంటుంది. రీసెంట్ గా అమరన్, తండేల్ సినిమాలతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. శివకార్తికేయన్, సాయి పల్లవిగా జంటగా నటించిన అమరన్ సినిమా తమిళ్ లో తెరకెక్కినా కూడా తెలుగులోనూ సూపర్ హిట్ గా నిలిచింది. ఇక నాగ చైతన్య హీరోగా నటించిన తండేల్ సినిమా సంచలన విజయం సాధించింది. ఈ సినిమా ఏకంగా 100కోట్లకు పైగా వసూల్ చేసి ఇప్పటికీ హౌస్ ఫుల్ కలెక్షన్స్ తో దూసుకుపోతుంది. సాయి పల్లవికి ఇండస్ట్రీలో ఎంతో ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ఎక్కడా స్కిన్ షో చేయకుండా అద్భుతంగా నటించి మెప్పిస్తుంది. సాయి పల్లవి నటి మాత్రమే కాదు అద్భుతమైన డాన్సర్ కూడా.. సినిమాల్లోకి రాక ముందు సాయి పల్లవి పలు టీవీ షోల్లో డాన్స్ చేసింది. తెలుగులో డాన్స్ షో ఢీలోనూ పాల్గొంది సాయి పల్లవి. ఇక సినిమాల్లో సాయి పల్లవి తన డాన్స్ తో ఆకట్టుకుంటుంది. అయితే సాయి పల్లవి ఓ సాంగ్స్ కు స్వయంగా కొరియోగ్రాఫ్ చేసుకున్న విషయం తెలుసా.? సాయి పల్లవి కొరియోగ్రఫీ చేసుకున్న సాంగ్స్ ఏవో తెలుసా.? సాయి పల్లవి ప్రేమమ్ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. ఈ సినిమాలో ఓ సీన్ లో హీరోకు అతని ఫ్రెండ్స్ కు సాయి పల్లవి డాన్స్ నేర్పించే సన్నివేశం ఉంటుంది. ఆ సాంగ్ కు సాయి పల్లవి స్వయంగా కొరియోగ్రాఫ్ చేసిందట. అంతే కాదు తెలుగులోనూ సాయి పల్లవి కొన్ని సాంగ్స్ లో స్టెప్స్ ను కొరియోగ్రాఫ్ చేసుకుందట. %-%లవ్ స్టోరీ%-% మూవీలో %-%సారంగ దరియా%-% పాటలో సాయి పల్లవి కొన్ని స్టెప్స్ కంపోజ్ చేసుకుందట. అలాగే నానితో నటించిన శ్యామ్ సింగరాయ్ సినిమాలో ప్రణవాలయ%-% పాటకి కూడా సాయిపల్లవినే కంపోజ్ చేసిందని టాక్. ప్రస్తుతం సాయి పల్లవి హిందీలో రామాయణం సినిమాలో నటిస్తుంది. అలాగే శింబు సినిమాలోనూ సాయి పల్లవి హీరోయిన్ గా నటిస్తుందట.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656